



సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper




సంకలనం : తెలుగుదేశం పార్టీ | 6 నవంబరు 2022 ఆదివారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 257

దోపిడీ, ప్రజాసమస్యలపై ప్రశ్నిస్తున్నందుకే...

## ప్రతిపక్షనేతల హత్యకు జగన్ కుట్ర!

- అందులో భాగంగానే నందిగామలో చంద్రబాబునాయుడుపై రాళ్లతో దాడి
- అంతకముందుకు 250 కోట్ల సుపారీ ఇచ్చి పవన్ హత్యకు స్కెచ్
- జగన్ రెడ్డి హయాంలో జెసిబిలకు మాత్రమే పని!
- బెదిరింపులతో మా పోరాటాన్ని అడ్డుకోలేరు
- జగన్ రెడ్డి అరాచకాలపై కలిసివచ్చే పార్టీలతో ఉమ్మడిపోరు
- టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బోండా ఉమామహేశ్వరరావు



4

రాజకీయ లబ్ధికోసం విడదల రజనీ

## ఏ ఎండకా గొడుగు!

- మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజం



6

చంద్రబాబు పర్యటనపై ముందస్తు సమాచారం ఉన్నా...

## పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోలేదు?

- రాళ్లదాడికి బాధ్యులపై పోలీసులు చర్యలు తీసుకోవాలి
- జడ్ ప్లస్ కేటగిరి నేతపై రాయి విసిరితే పువ్వుల్లో రాయంటారా?
- టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఆగ్రహం



5

గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో...

## అక్రమాలకు వైసిపి ప్లాన్!

- టిడిపి ఎమ్మెల్సీ పర్చూరి అశోక్‌బాబు



7

పేదల బియ్యాన్ని పందికొక్కుల్లా...

## బొక్కేస్తున్న జగన్ అండ్ కో!

- మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ధ్వజం



8



10

గుంతలు పూడ్చటం చేతగానోళ్లు...

## రోడ్ల విస్తరణ చేస్తారా?

- గుంటూరు పార్లమెంటు టిడిపి అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్



5

ఎన్టీఆర్ కీర్తి ప్రతిష్టలు

## దెబ్బతీసేందుకే...

- మెడికల్ కమిషన్ చైర్మన్‌కు ఎంపీ కనకమేడల లేఖ

# మహాపురుషుడి మైలురాళ్లు



## శత దినోత్సవాల రారాజు

33 సంవత్సరాలు వరుసగా శతదినోత్సవ
చిత్రాలు కలిగిన ఏకైక హీరో
శ్రీ నందమూరి తారక రామారావుగారు మాత్రమే.
ఇతరులెవ్వరికీ సాధ్యం కాని, సాధించలేని
అరుదైన రికార్డ్ ఇది.

- టి.డి జనార్ధన్


## మన చంద్రన్న


అభివృద్ధి, సంక్షేమ విజనరీ


### మంగళగిరిలో ఎయిమ్స్

పేదలకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం
అందించడం కోసం ప్రతిష్టాత్మకమైన
ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్
సైన్సెస్‌ను 183 ఎకరాల్లో రూ.1,618 కోట్లతో
నెలకొల్పారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్








# మైనారిటీ డిక్లరేషన్ హామీలు ఏమయ్యాయి జగన్‌రెడ్డి?

తేది : 08-02-2018
స్థలం : నెల్లూరు జిల్లా, హసనాపురం
హామీ : ఏటా రూ.2,500 కోట్లు కేటాయింపు

122 98.4% హామీల అమలు అంటే ఇదేనా?



నేడు

మైనారిటీ సంక్షేమం కోసం ఏడాదికి రూ.100 కోట్లు కూడా ఖర్చు చేయలేదు.

## మైనారిటీలకు ధోకా ఇచ్చిన జగన్‌రెడ్డి

### దోపిడీ, ప్రజాసమస్యలపై ప్రశ్నిస్తున్నందుకే...

# ప్రతిపక్షనేతల హత్యకు జగన్ కుట్ర!

- అందులో భాగంగానే నందిగామలో చంద్రబాబునాయుడుపై రాళ్లు
- అంతకముందుకు 250 కోట్ల సుపారీ ఇచ్చి పవన్ హత్యకు స్కెచ్
- జగన్ రెడ్డి హయాంలో జెసిబిలకు మాత్రమే పని!
- బెదిరింపులతో మా పోరాటాన్ని అడ్డుకోలేరు
- జగన్ రెడ్డి అరాచకాలపై కలిసివచ్చే పార్టీలతో ఉమ్మడిపోరు
- టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బోండా ఉమామహేశ్వరరావు

అమరావతి(చైతన్యరథం), నవంబర్ 5: జగన్‌రెడ్డి ప్రభుత్వ వేల కోట్ల అవినీతి, ప్రజాసమస్యలపై తమగ ళాన్ని విప్పిస్తున్నందుకే చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్‌లను హతమార్చేందుకు జగన్‌రెడ్డి కుట్రపన్నా రు. అందులో భాగంగానే నిన్న చంద్రబాబునాయుడు పై నందిగామలో రాళ్లు వేయించారని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు బోండా ఉమామహే శ్వరరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళగిరి లోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... పవన్ కళ్యాణ్ హత్యకు రూ.250 కోట్లతో స్కెచ్ వేసి రెక్కీ కూడా నిర్వహించారు. జగన్ అండ్ కో అవినీతిని ప్రశ్నిస్తే ప్రతిపక్ష నేతలను అడ్డుతొలగించుకొని రాజ కీయం చేయాలనుకుంటున్నారని బోండాఉమ దుయ్య బట్టారు. జగన్‌రెడ్డి తన పరిపాలనే విధ్వంసంతో మొదలుపెట్టారు. ప్రజావేదిక కూల్చివేతతో ఆయన పాలన ఆరంభమైంది. ఈ మూడున్నరేళ్లలో ప్రభుత్వ అవినీతిని ప్రశించిన వారిపై దాడులు, వారి ఆస్తుల కూల్చివేతలకు పాల్పడుతున్నారు. ప్రతిపక్షాలకు సహ కరించిన వారిపై దాడులు, కూల్చివేతలు, తప్పుడు కేసులు పెట్టడమే జగన్‌రెడ్డి విధానమని అన్నారు. పవ న్‌కల్యాణ్ బహిరంగ సభకు స్థలం ఇప్పటం గ్రామ స్తులు చేసిన నేరమా అని ప్రశ్నించారు. రహదారి విస్తరణ పేరుతో జేసీబీలు తీసుకువచ్చి గర్భిణీలు ఉన్న ప్పటికీ కాళ్లవేళ్లా పడినా లాఠీలతో కొట్టించి ఇళ్లను కూల్చారు. ప్రతి శుక్ర, శనివారాల్లో జేసీబీలకు జగన్ రెడ్డి పని కల్పిస్తున్నారు. జగన్‌రెడ్డి చేతిలో పరిపాలన పిచ్చివాడి చేతిలో రాయిగా మారిందని అన్నారు. విలే కరుల సమావేశంలో బోండా ఉమా ఏమన్నారో ఆయ న మాటల్లోనే...!

### కుట్రపూరితంగానే చంద్రబాబుపై దాడి!

నందిగామ పర్యటనలో చంద్రబాబుగారి కాన్వా య్‌పై స్థానిక ఎమ్మెల్యే, వారి తమ్ముడు, ఎమ్మెల్సీ అరుణ్, వారి ముఖ్య అనుచరులు కుట్రపన్ని దాడికి పాల్పడ్డారు. అదృష్టవశాత్తు చంద్రబాబునాయుడుకు ప్రాణాపాయం తప్పింది. ఆ రాయి సీఎస్ వోకు గడ్డం పై తగిలింది. అదే కంటిపై తగిలుంటే కన్నుపోయేది. ఇంకా 15 రాళ్ల వరకు విసిరారు. ఈ ప్రభుత్వం పథకం ప్రకారమే ప్రతిపక్ష నేతలపై దాడులకు దిగు తోంది. ప్రాణాలు తీయడానికి కూడా వెనుకాడటం లేదు. ఇందుకు నిదర్శనమే పవన్ పై రెక్కీ, వైఎస్ వివేకానందరెడ్డిని చంపిన వ్యక్తులు తాడేపల్లి ప్యాలెస్



లోనే తిరుగుతున్నారు. ఒక ఫ్యాక్షనిస్ట్ పరిపాలన చేస్తే ఎలా ఉంటుందో చూస్తున్నాం. ఇప్పటం గ్రామస్థులపై వైసీపీ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. టీడీపీ అధికా రంలోకి వచ్చిన వెంటనే కూల్చిన ఇళ్లు, కాంపౌండ్ వాల్ ను కట్టించి ఇస్తాం. ప్రజలందరూ జగన్ రెడ్డి అరాచకాలను గమనించాలి. ముక్తకంఠంతో ఖండిం చాలి. ఇప్పటంలో గాంధీ, నెహ్రూ విగ్రహాలను ధ్వం సం చేసి.. వైఎస్ విగ్రహానికి మాత్రం పోలీసులు కాప లా ఉండి కాపాడారు. చంద్రబాబుపై హత్యాయత్నం లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీని ముద్దాయిలుగా చేర్చి విచా రణ చేయాలి. అరుణ్‌కుమార్ ముఖ్య అనుచరుడే నిన్నటి పర్యటనలో ఉన్నాడు. ఎందుకు వారు అక్కడ ఉన్నారు? పోలీసులు ఏం చేస్తున్నారు? వీటికి ప్రభు త్వం సమాధానం చెప్పాలి.

పవన్ కళ్యాణ్ హత్యకు రూ.250 కోట్లు సుపారీ పైనా విచారణ జరగాలి. ఇందులో తాడేపల్లి హస్తం ఉందనే అనుమానాలు ఉన్నాయి. ఇప్పటంలో రహ దారి విస్తరణ కోసం అని చెబుతున్నారు. రాష్ట్రంలో రోడ్లపై గుంతలు పూడ్చడానికి ఒక్క తట్ట మట్టి వేశా రా? టీడీపీ హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లు బూజు పట్టగా..నేడు ఉన్న ఇళ్లను కూల్చుతున్నారు.ఒక్క ఇల్లు కట్టలేదు. వైసీపీ పాలన జేసీబీ పాలన. వచ్చే రోజుల్లో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజకీయ పార్టీలు, మేధావులు రోడ్లపైకి రావాల్సిన అవసరం ఉంది. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సమాజంలో అన్నివర్గా లు, రాజకీయపార్టీలు కలిసి రావాలని ఇప్పటికే చంద్ర బాబు పిలుపునిచ్చారు. కలిసొచ్చే పార్టీలను కలుపు కొని ముందుకు వెళ్తామని బోండా ఉమామహేశ్వర రావు పేర్కొన్నారు.

## అవినీతిని ప్రశ్నించినందుకే అయ్యన్న అరెస్టు

విశాఖలో 40వేల కోట్ల భూములను కబ్జా చేశారని ప్రశ్నించినందుకు అయ్యన్నపాత్రుడిని సీబీసీఐడీ పోలీ సులు దండుపాళ్యం బ్యాచ్ లా వెళ్లి, గోడలు దూకి, ఆడవారిపై దౌర్జన్యం చేసి, కుమా రుడు రాజేష్‌ను కొట్టి అర్ధరాత్రి అరెస్ట్‌చేశారు. మీ అరాచకాలు ప్రజలు చూడకూడదని అర్ధరాత్రిళ్లు వెళ్తున్నారా? అమరావతి కోసం భూములిచ్చిన రైతు లను బూట్లతో తన్ని పాద యాత్రను అడ్డుకున్నారు. బాత్రూం అంత గోడకట్టా రని అయ్యన్నపాత్రుడిని అరెస్ట్‌చేస్తే కోర్టులు ఏం తీర్పు లు ఇచ్చాయో చూశాం. జగన్‌రెడ్డి మేనమామ రవీం ద్రనాథ్‌రెడ్డి కడప జిల్లా కమలాపురంలో వక్ఫ్ భూము ల్లో సినిమా హాళ్లు కడితే చర్యలు ఉండవు. నదులు పక్కన, చెరువులు పక్కన భూములు ఆక్రమించు కుని వైసిపి నేతలు ఇళ్లు కడితే పట్టించుకోరు. దుర్యోధనుడి పరిపాలన మాదిరిగా జగన్‌రెడ్డి తీరు ఉంది. దుశ్శాసునుడికి పట్టిన గతే జగన్‌కు పడుతుంది.

# చంద్రబాబుకు హానితలపెడితే రాష్ట్రం అగ్నిగుండమే!

- వైసిపి రౌడీ రాజకీయానికి పరాకాష్ఠ!
- టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవిబి రాజేంద్రప్రసాద్

అమరావతి (చైతన్యరథం), నవంబర్ 5: చంద్ర బాబునాయుడుపై నందిగామలో వైసిపి మూకలు చేసిన రాళ్లదాడిని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవిబి రాజేంద్రప్రసాద్ తీవ్రంగా ఖండించారు. చంద్ర బాబు కాన్వాయ్‌పై రాళ్ళ దాడి వైసీపీ రౌడీ రాజకీయా నికి పరాకాష్ఠ అని దుయ్యబట్టారు.ప్రజల్లో చంద్రన్నకు లభిస్తున్న ఆదరణ, ప్రభంజనాన్ని చూసి పరదా నాయకుడికి భయం పట్టుకొని రాళ్ళ దాడి చేయిం చాడని అన్నారు. ఎదురుగా వచ్చి నిలబడే ధైర్యం లేక చీకట్లో రాళ్ళ దాడి చేయించే



దుస్థితికి దిగజారిపోయిన జగన్ దిగజారిపోయార న్నారు. చంద్రబాబు భద్రత విషయంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ ఘటన పై సమగ్ర విచారణ జరిపించాలి. దాడికి పాల్పడిన వైసీపీ రౌడీలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబునాయుడుకు ఎటువంటి హాని తలపెట్టినా రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని, ఆ తర్వాత జరిగే పరిణామాలకు ముఖ్యమంత్రి జగనే బాధ్యత వహించాల్సి వస్తుందని రాజేంద్రప్రసాద్ హెచ్చరించారు.

## చంద్రబాబు పర్యటనపై ముందస్తు సమాచారం ఉన్నా

# పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోలేదు?

- రాళ్లదాడికి బాధ్యులపై పోలీసులు చర్యలు తీసుకోవాలి
- జడ్ ప్లస్ కేటగిరి నేతపై రాయి విసిరితే పువ్వుల్లో రాయంటారా?
- టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఆగ్రహం




అమరావతి(చైతన్యరథం), నవంబర్ 5: తెలుగు దేశంపార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు నందిగామ, జగయ్యపేట నియోజక వర్గాల్లో బాదుడే బాధుడు కార్యక్రమంలో పాల్గొంటారని ముందస్తుగానే పోలీసులకు సమాచారం ఉన్నప్పటికీ ఒక వీఐపీ నంది గామ పోలీసులు ఏ మాత్రం జాగ్రత్తలు తీసుకోలేదని తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య పేర్కొన్నారు. అదే జగన్మోహన్‌రెడ్డి పర్యటన అయితే ముందస్తు అరెస్ట్‌లు చేస్తారు. పరదాలు కడతారు. నిన్న చంద్రబాబుగారి పర్యటనకు వచ్చిన జనాన్ని వైసిపి నేతల్లో ఉక్రోషం, ఆక్రోశం, అభద్రతాభావం నెలకొని రాళ్ల దాడికి దిగారు. సీఎస్‌ఓ మధుకు రాయి తగిలింది. అదే రాయి చంద్రబాబుగారికి తగిలి ఉంటే ఏంటి? పోలీస్ వ్యవస్థ పని తీరు ఇదేనా... రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నాయా? ప్రధాన ప్రతిపక్ష నాయకుడికి ఒక న్యాయం, అధికారపక్షం నాయకుడికి మరో న్యాయమా? జడప్లస్, ఎన్ఎస్ జి రక్షణలో ఉన్న వ్యక్తిపై దాడి జరుగుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారు? చంద్రబాబు పర్యటనకు ప్రజాస్పందన చూసిన స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు భయపడిపోయారు. 23 క్రైమోర్ మైన్స్ పెడితేనే భయపడని మనిషి నాలుగు రాళ్లువేస్తే భయపడతారా? మీ ఉడతఊపులకు చంద్రబాబు నాయుడు భయపడరు. చంద్రబాబుపై రాయి వేయడం పక్కా ప్లాన్. రాజశేఖర్‌రెడ్డి బొమ్మ దగ్గర ఉన్నది పరిమి కిషోర్, బెజవాడ కార్తీక్ వైసీపీ ఎమ్మెల్యే ప్రధాన అనుచరులు కాదా? వాళ్ల చేతిలో కర్రలు కనపడటం లేదా? అక్కడ బ్యాగ్‌లో రాళ్లు తీసుకువచ్చారు. దీనికి పోలీసులు ఏంసమాధానం చెబుతారు? పక్కనే పోలీసులు ఉన్నా పట్టించుకోలేదు. విజయవాడ సీపీ మాట్లాడుతూ పూలల్లో రాయి వచ్చి ఉంటుందని చెప్పడం వారి బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. గతంలో వైసిపి దుండగుల చేతిలో గాయపడిన చెన్నుపాటి గాంధీకి కన్నుపోయిన విషయాన్ని పోలీసులు తీసుకో వాలి. హత్యాయత్నం చేసిన వైసీపీ నాయకులను పోలీ సులు వదిలేశారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రి, 42 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నేతపై రాయితో దాడికి దిగితే పోలీసులు చోద్యం చూస్తున్నారు. చంద్రబాబు పర్యటనలో పాల్గొన్న వైసీపీ నాయకులను ఎం దుకు అరెస్ట్ చేయలేదు? కోర్టులు చీవాట్లు పెట్టినా ఎందుకు పోలీసుల్లో చలనం కలగటం లేదు? చట్ట బద్ధంగా చేయాలన్న ఆలోచన మీకెందుకు రావడం లేదు? పోలీసులు చేస్తున్న తప్పులకు మూల్యం చెల్లిం చుకోకతప్పదు. దాడి చేసినవాళ్లకు పోలీసులు మద్దతు పలకడం హేయం. దీనిపై సమగ్ర విచారణ జరపాలని వర్ల రామయ్య విజ్ఞప్తిచేశారు. ఐపిసి 307కింద హత్యాయత్నం కేసు నమోదు చేసి కిషోర్, కార్తీలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

# ఎన్టీఆర్ కీర్తి ప్రతిష్టలు దెబ్బతీసేందుకే...

## హెల్త్ యూనివర్శిటీ పేరు మార్పు • మెడికల్ కమిషన్ చైర్మన్‌కు ఎంపీ కనకమేడల లేఖ



అమరావతి (చైతన్యరథం), నవంబర్ 5: ఎన్టీఆర్ కీర్తి ప్రతిష్టలు దెబ్బతీయడానికి, ఆయనను అవమానించేందుకే యూనివర్శిటీకి పేరు మార్పు చేశారని రాజ్యసభ సభ్యుడు కనమేడకల రవీంద్రకుమార్ పేర్కొన్నారు. హెల్త్ యూనివర్సిటీ పేరుమార్పుపై ఆయన మెడికల్ కమిషన్ చైర్మన్ కు ఒక లేఖరాశారు. లేఖ సారాంశం ఇలా ఉంది. పేదలకు మెరగైన వైద్య సేవలు అందించేందుకు దేశంలోనే ప్రప్రథమంగా 1986 లో అన్ని మెడికల్ కాలేజీలను ఎన్టీఆర్ యూనివర్శిటీ కిందకు తీసుకొచ్చారు. నాడు ఎన్టీఆర్ తీసుకున్న నిర్ణయంతో రాష్ట్రంలో వైద్యరంగంలో అనేక మార్పులు చోటుచేసుకోవడమే కాకుండా వైద్య విద్యార్థులకు, పేదవర్గాలకు ఎంతగానే ఉపయోగపడింది. ఒక దశాబ్దకాలం తర్వాత ఈ సంస్థ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీగా పేరొంది దేశ విదేశాలలో వేల మంది వైద్యవిద్యార్థులు అనేక కీలక పదవులలో స్థిరపడ్డారు. గత మూడున్నర సంవత్సరాలు ఈ పేరు మరింత ఇనుమడించింది. ఇంతలోనే ఎన్టీఆర్ హల్త్ యూనివర్శిటీ పేరును డా.వై.ఎస్.ఆర్ హెల్త్ యూనివర్శిటీగా మార్పు చేయడం అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. పేరు మార్పుకు వైసీపీ ప్రభుత్వంవ చెబుతున్న కారణాలు చాలా హాస్యాస్పదంగా ఉన్నాయి. పేరు మార్పుపై పూర్వ విధ్యార్థులకు గానీ, ఎటువంటి ప్రజాభిప్రాయ సేకరణ గానీ చేయలేదు. పేరు మార్పుతో గత నాలుగు దశాబ్దాలుగా నిర్మించుకున్న ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీయడమే కాకుండా దేశ విదేశాలలో వైద్య విద్యార్థులు సమస్యలు ఎదుర్కొవాల్సి వస్తుంది. ఒక విద్యాసంస్థ బ్రాండ్ ఇమేజ్ ను బట్టి ఆ విధ్యార్థుల భవిష్యత్తు ఎంతగా ఆధారపడి ఉంటుందో మాకంటే మీకు బాగా తెలుసు. దేశ విదేశాలలో ఎన్టీఆర్ అన్న పేరుకు ఎంతో ఉన్నతమైన పేరు, వ్యక్తిత్వం ఉన్నాయి. ఎన్టీఆర్ అన్న పేరు ప్రతీ తెలుగువాడి, ప్రతీ భారతీయుడి హృదయాలను టచ్ చేసే పేరు. ఇంతటి గొప్ప మహెూన్నతమైన పేరు మార్పు చేయడాన్ని ఊహించుకోలేకున్నాం. దీనిపై జోక్యం చేసుకుని పేరు మార్పును నిలుపుదల చేసి సంస్థ బ్రాండ్ ఇమేజ్ ను కాపాడాలని మెడికల్ కమిషన్ చైర్మన్ ను ఎంపి కనకమేడల రవీంద్రకుమార్ కోరారు.

## రాజకీయ లబ్ధికోసం విడదల రజనీ

# ఏ ఎండకా గొడుగు!

- చంద్రబాబును విమర్శించే స్థాయి రజనికి లేదు
- మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజం



చిలకలూరిపేట (చైతన్యరథం), నవంబర్ 5: స్థాయిమరచి చంద్రబాబు నాయుడుపై వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని విమర్శలు చేస్తున్నారని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. చిలకలూరిపేటలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... నాడు మహానాడు వేదికపై చంద్ర బాబు దయతోనే ఇంత ఎత్తుకు ఎదిగానని, ఆయన నాటిన చెట్టు కొమ్మనని పొగడ్తలతో ముంచెత్తిన రజని... నేడు జగన్ రెడ్డి పంచన చేరి తన మంత్రి పదవిని కాపాడుకోవడానికి చంద్రబాబుపై స్థాయి మరిచి విమర్శలు చేస్తున్న మంత్రి విడదల రజిని గారు ఏ ఎండకా గొడుగు పట్టడంలో సిద్ధహస్తురాలని అన్నారు. ఈ విషయం రాష్ట్ర ప్రజలందరికీ అర్థమైం దని అన్నారు. ఈరోజు నువ్వు ఈ స్థాయిలో ఉన్నా వంటే దానికి కారణం తెలుగుదేశంపార్టీ. చంద్రబాబు నాయుడు భిక్షే. లోకేష్ మంగళగిరిలో ఓడిపోయారం టూ ఆయన మీద విమర్శలు చేయడం రాజకీయ అపరిపక్వతకు నిదర్శనం. రాజకీయాల్లో గెలుపు ఓట ములు సహజం. జగన్మోహన్‌రెడ్డి తల్లి వైఎస్ విజయ మ్మను విశాఖపట్నంలో గెలిపించుకోలేక పోయిన విషయం మంత్రికి గుర్తుండకపోవచ్చు. ప్రతిపక్షనేతపై విమర్శలు చేసేముందు మీశాఖలో మేట వేసిన సమ స్యలపై దృష్టిపెట్టాలని హితవు పలికారు. విలేకరుల సమావేశంలో పుల్లారావు ఏమన్నారో ఆయన మాటల్లోనే..!

### మాజీ సైనికోద్యోగి వైద్యానికే దిక్కులేదు!

దేశానికి సేవలందించిన ఒక మాజీ సైనికోద్యోగి వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే అక్కడ 24 గంటలు గడిచినా వైద్యం అందించలేక పోయారు. ఇది మీ శాఖలో జరుగుతున్న దౌర్భాగ్య పరిస్థితి. పైగా ముస్లిం మైనారిటీ వర్గానికి చెందిన మాజీ సైనిక ఉద్యోగిపై మీ పార్టీకి చెందిన వారే హత్యాయత్నం చేశారు. హత్యాయత్నం చేసినవారిపైన సరైన సెక్షన్ల కింద కేసులు పెట్టకపోగా వారిని ఇప్ప టికీ బెదిరిస్తున్నారు. మాజీ సైనికోద్యోగి బాజీ చేసిన పాపం కూడా ఏమీలేదు. వార్డులో సమస్యలపై ప్రశ్నిం చాడని కక్షగట్టి మరీ అతనిపై హత్యాయత్నానికి పాల్ప డ్డారు. మీ శాఖలో జరుగుతున్న అవినీతి, అక్రమాల ను గాలికొదిలేసి... చంద్రబాబు, నారా లోకేష్‌లపై విమర్శలు చేస్తూ జగన్మోహన్ రెడ్డి భజన చేసుకుంటూ మంత్రి రజని పబ్బం గడుపుకుంటున్నారు.

### ఇప్పటికీ పంటనష్టం అంచనాలు లేవు!

భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతుల తాలూ కు పంట నష్టపరిహార అంచనాలు ఇప్పటివరకు తయారు చేయలేదు. ప్రతి ఎకరాకు ఐదు నుంచి ఆరు క్వింటాలు ప్రత్తి పంట నష్టపోయారు. అలానే మిర్చి వేసిన రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారు. పోయిన సంవత్సరం జరిగిన పంట నష్టపరిహారం రైతు సోదరులకు ఇప్పటివరకు అందలేదు. కొద్ది రోజుల క్రితం చంద్రబాబు నాయుడు పంట నష్టపోయిన రైతు సోదరులను పరామర్శించడానికి వస్తున్నారని తెలిసి హడావుడిగా పర్యటన చేసిన మంత్రి విడదల రజని రైతులకు ఎలాంటి నష్టపరిహారం అందించారో సమాధానం చెప్పగలరా? ఒక మంత్రిగా మీకు రైతుల పట్ల బాధ్యత ఉంటే వారికి ఎలాంటి భరోసానివ్వబోతున్నారో చెప్పాలి. చిలకలూరిపేట నియోజకవర్గంలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న 340 మంది రైతులకు ఇప్పటివరకు ఒక్క కనెక్షన్ కూడా ఇవ్వలేదు.

రైతులకు జరిగిన పంట నష్టపరిహారం ఇవ్వరు. విద్యుత్ కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకుంటే కొత్త విద్యుత్ కనెక్షన్లు కూడా ఇవ్వరు. రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి ఎంత నిర్లక్ష్య వైఖరి వ్యవహరిస్తుందో ఈ సంఘటనే ఉదాహరణ. ఇప్పటికే విద్యుత్ కనెక్షన్లు ఉన్న రైతులకు కరెంటు మీటర్లు బిగిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ మీటర్లు బిగించడంలో వెనకడుగు వేసినా రాష్ట్ర ప్రభుత్వ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. విద్యుత్ మీటర్ల బిగింపులో జగన్ రెడ్డి ప్రభుత్వం వేల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడుతోందని పుల్లారావు దుయ్యబట్టారు.

# అధినేతపై రాళ్లదాడి అమానుషం

### వాషింగ్టన్ లో యుఎస్ఎ టిడిపి నిరసన



వాషింగ్టన్ డిసి: తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్య క్షులు నారా చంద్రబాబునాయుడు కాన్వాయ్‌పై నంది గామలో వైసిపి ముష్కరమూకలు చేసిన రాళ్ల దాడిని యుఎస్ఎ టిడిపి తీవ్రంగా నిరసించింది. వాషింగ్టన్ డీసీలో యుఎస్ఎ టిడిపి ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి మహాత్మాగాంధీ చిత్రపటం వద్ద నిరసన తెలి పారు. ఈ సందర్భంగా గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ చంద్రబాబు కాన్వాయ్‌పై దాడి జగన్ రెడ్డి ప్రభుత్వ దుర్మార్గపు ఆలోచనలకు అద్దం పడుతోందని దుయ్య బట్టారు. చంద్రబాబు నాయుడు ప్రజాదరణను చూసి తట్టుకోలేకపోతున్నారు. అందుకే దొంగ దెబ్బ తీసేం దుకు కుట్రలు పన్నుతున్నారు. గతంలో చంద్రబాబు నివాసంపై జోగి రమేష్ దాడిచేస్తే మంత్రి పదవి ఇచ్చా రు. ప్రతిపక్ష నేతలపై దాడి చేస్తున్నవారికి ఉన్నత పదవులు, పదోన్నతులు కల్పిస్తున్నారు. టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడి చేసిన వారిపై ఇప్పటివరకు చర్యలు లేవు. ఇక సామాన్యులకు ఏం రక్షణ ఉం టుంది? రాష్ట్రంలో ప్రజలు స్వేచ్ఛంగా బతికే పరిస్థితి లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తంచేశారు. వాషింగ్టన్ డిసి తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు భాను మాగులూరి మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు గారి రోడ్ షోలో వైసీపీ రౌడీమూకలు రాళ్లు రువ్వడం జగన్ రెడ్డి నియంతృత్వ, ఫ్యాక్షనిస్టు వైఖరికి నిదర్శనమని అన్నారు. నియంత పోకడలతో రౌడీపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పతనం ప్రారంభమైంది. వైసీపీ ప్రభుత్వంలో దౌర్జ న్యం,రౌడీయిజం, అఘాయిత్యాలు, దురాగతాలు పరా కాష్టకు చేరాయి. ఈ రాక్షస పాలనకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మన్నవ వెంకటేశ్వరరావు, శ్రీకాంత్ ఆచంట, ముప్పనేని జగన్మోహన్‌రావు, గుత్తా రమేష్ బాబు, రామకృష్ణ ఇంటూరి, సీతారామ్, ఆంజనేయ ప్రసాద్, రమేష్ అవిర్నేని తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో...

# అక్రమాలకు వైసిపి ప్రభుత్వం ప్లాన్!

- వైసిపిని టీచర్లు, నిరుద్యోగులు చీకొడుతున్నారు
- 5స్థానాల్లో ఓటమి తప్పదనే భయంతోనే అక్రమాలు
- ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్న వైసిపినేతలు
- టిడిపి ఎమ్మెల్సీ పర్చూరి అశోక్‌బాబు

అమరావతి (చైతన్యరథం), నవంబర్ 5: విద్యావంతులు ఓటర్లుగా ఉండే గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు సాధారణంగా తక్కువ రాజకీయ జోక్యంతో అక్రమాలకు తావులేకుండా జరుగుతుంటాయి. కానీ, దేశంలోనే ప్రప్రథమంగా ఏపీలో ఈ ఎన్నికల్లో సైతం లబ్ధిపొందేందుకు వైసీపీ ప్రభుత్వం అక్రమాలకు పాల్పడటం సిగ్గుచేటని టిడిపి ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... స్వయంగా ఎన్నికల సంఘమే వాలంటీర్ వ్యవస్థను ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని చెబితే అనంతపురంలో స్వయానా మంత్రి ఉషశ్రీ చరణ్ వాలంటీర్లను వాడుకోమని బహిరంగంగా చెప్పడం దుర్మార్గం. వైసీపీ మంత్రులు ఎంత బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారో దీన్ని బట్టి అర్థంచేసుకోవచ్చని అన్నారు. విలేకరుల సమావేశంలో అశోక్ బాబు ఏమన్నారో ఆయన మాటల్లోనే..!



నిరభ్యంతరంగా తీసుకుంటున్నారు. ముఖ్యంగా మంత్రులే వాలంటీర్లను విచ్చలవిడిగా వాలంటీర్లను వాడుకుంటున్నారు. తెలుగుదేశం టీచర్ ఎమ్మెల్సీలలో పోటీ చేయకపోయినా... ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పోటీ చేస్తున్న టీచర్ల సంఘాలు లేవనెత్తిన అంశాలకు పూర్తి మద్దత్తు ఇస్తాం.


### సిఎంఓ నుంచే అక్రమాలకు ఆదేశాలు!

చిత్తూరు ఓటర్ల నమోదుపై కూడా సి.ఎం ఆఫీసు నుంచి ఆదేశాలు జారీ చేస్తూ అధికారులను ప్రలోభపెడుతున్నారు. చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులు చట్టాన్ని తుంగలో తొక్కి అధికార పార్టీ నాయకులకు తాబేదార్లుగా వ్యవహరిస్తున్నారు. ఎన్నికల కమీషన్ వద్ద సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేసే వ్యవస్థ లేదని అవకాశంగా తీసుకున్న వైసీపీ ప్రభుత్వం దొంగ సర్టిఫికేట్లను పెట్టి ఓటర్ల నమోదుకు పాల్పడుతోంది. ఈ విషయాన్ని మేం సెంట్రల్ ఎలక్షన్ కమీషన్ దృష్టికి తీసువెళుతాం. ఓటర్ పేరు ప్రక్కన వారి విద్యార్హతలు కూడా ఓటర్ల జాబితాలో ప్రచురించేలా ఎన్నికల సంఘాన్ని కోరబోతున్నాం. వైసీపీ దుర్మార్గాలకు అనుకూలంగా వ్యవహరించని అనంతపూర్, నెల్లూరు డీఈఓలను బదిలీ చేశారు. ఇంతకంటే దుర్మార్గం మరోటి ఉండదు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నిజాయితీగా, నిబద్ధతతో పనిచేసే అధికారులను బదిలీ చేయడం ఎంతవరకు న్యాయం? ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు డీఈఓ అక్రమ బదిలీపై ఎన్నికల సంఘానికి పిర్యాదు చేస్తాం. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పుడు డీఈఓను బదిలీ చేసే అధికారం ప్రభుత్వానికి లేదు. ఉత్తరాంధ్ర లో ఫిజికల్ అబ్లిగేషన్స్ ఎన్ని ఇస్తున్నారో కూడా ఎమ్మార్వోలు లెక్క చెప్పడం లేదు. ప్రతిపక్షాలు తీసుకెళితే అభ్యంతరం చెబుతున్న అధికారులు వైసీపీ వాళ్లు తీసుకెళితే మాత్రం

### చివరితేదీపై కూడా తప్పుదారి

గ్రాడ్యుయేట్ ఎన్నికల ఓటర్ల నమోదుకు చివరి తేది నవంబర్ 7. కొంతమంది ఇది 9వ తేదీ అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వారి మాటలు నమ్మి మోసపోవద్దు. వైసీపీ ప్రభుత్వం ఈ అక్రమాలకు పాల్పడటానికి ప్రధాన కారణం ఉద్యోగులు ఈ ప్రభుత్వాన్ని ఛీకొట్టడమే. నిరుద్యోగులు వైసీపీ ఈ ప్రభుత్వం ఎప్పుడెప్పుడు దిగిపోతుందా అని ఎదురు చూస్తున్నారు. కాబట్టి ఇప్పుడు జరగే ఐదు గ్రాడ్యేయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక్కటి కూడా వైసీపీ ప్రభుత్వం గెలిచే అవకాశం లేదు. అందుకే అక్రమాలు, ప్రలోభాలతో గెలవాలనుకుంటున్నారు. రౌడీలు, క్రిమినల్స్ ను పెద్దల సభకు తీసుకురావాలని వైసీపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. వైసీపీ అక్రమాలను తిప్పికొట్టేందుకు అవసరమైతే ఢిల్లీకి వెళ్లి ఎన్నికల సంఘానికి పిర్యాదు చేస్తాం. వాలంటీర్ల సేవలను వాడుకోవాలని చెప్పిన మంత్రిని డిస్ క్వాలిఫై చేయాలని కూడా అశోక్ బాబు డిమాండ్ చేశారు.

## ఈ ఎన్నికలు సెమీ ఫైనల్ లాంటివి!



2024లో సార్వత్రిక ఎన్నికలు ఉన్న నేపథ్యంలో గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎన్నికలు సెమీ ఫైనల్స్ లాంటివని మాజీ ఎమ్మెల్సీ ఎఎస్ రామకృష్ణ పేర్కొన్నారు. గతంలో రాజశేఖర్‌రెడ్డి ఈ రెండు ఎన్నికల్లో మేం పోటీం చేయం, వీటిని ఇతరులకు వదిలి పెడుతున్నామని అనేవాడు. జగన్‌రెడ్డి పాల్పడుతున్న అక్రమాలపై మాత్రమే చూస్తూ ఊరుకోం. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు సక్రమంగా జరిగినప్పుడే ప్రజాప్రతినిధులు చట్టసభల్లో సమర్థవంతంగా ప్రజాగళాన్ని విన్పిస్తారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సూత్రాన్ని తుంగలో త్రొక్కుతోంది. 2021 మార్చిలో జరిగిన ఎన్నికల్లో ఒక టీచర్ కాని టీచర్‌ను అనంతపూర్ నుంచి దిగుమతి చేసి కృష్ణా, గుంటూరు జిల్లాల స్థానంలో పోటీ చేయించారు. అనేక మంది అధికారులను ప్రలోభాలకు గురిచేసి ఆ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి గెలిచారు. తిరుపతి, నెల్లూరు గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కూడా అలాంటి అక్రమాలతోనే గెలవాలనే దురుద్దేశంతో డీఈఓలపై ఒత్తిడి చేస్తున్నారు. వారు ఒప్పుకోకపో వడంతో వారిపై కక్షసాధింపు చర్యలకు దిగారు. ప్రైవేటు స్కూల్లో పనిచేసే టీచర్లు ఖచ్చితంగా ఆరు సంవత్సరాలు పనిచేసి ఉండాలన్న నిబంధన ఉంది. ఇందులో మూడు సంవత్సరాలు స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేసి ఉండాలి. ఈ మూడు సంవత్సరాలు వరుసగా ప్రావిడెంట్ ఫండ్ కట్టాలి. వీరి జీతాలను ఆయా స్కూల్ మేనేజ్‌మెంట్ వారి బ్యాంకు ఖాతాల ఓలో జమచేయాలి. ఈ నింబంధనలు సంతృప్తి పరచని టీచర్లకు కూడా ఓటు హక్కు కల్పించాలని డీఈఓలపై ఒత్తిడి తీసుకొచ్చారు. వారు దానికి ఒప్పుకోకపోవడంతో వారిని కమీషనర్‌కు అప్పగిం చారు. కర్నూలు డీఈఓ ఎన్నికల సంఘం నిబంధ నలను తుంగలో తొక్కి వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తూ వైసీపీ వందిమాగాదులకు హక్కు కల్పిస్తున్నాడు. ఈ ఎన్నికల్లో గెలిచి ప్రజలు మూడు రాజధానులకు అనుకూలంగా ఉన్నారని చెప్పడానికి వైసీపీ ప్రభుత్వం కుట్రపన్నుతోంది. ఈ ఎన్నికలు రాష్ట్ర ఎన్నికల కమీషనర్ పర్యవేక్షణలో జరగవు. ఇవి కేంద్ర ఎన్నికల సంఘం నియమించే ఎన్నికల అధికారి పర్యవేక్షణలో జరుగుతాయి. యూనిఫైడ్ సర్వీసు రూల్స్ తీసుకురాకపోతే వైసీపీ ఎమ్మెల్సీలు రాజీనామా చేస్తామని చెప్పారు. రాజీనామా చేశారా? అని రామకృష్ణ ప్రశ్నించారు.

## పేదల బియ్యాన్ని పందికొక్కుల్లా...

# బొక్కేస్తున్న జగన్‌రెడ్డి అండ్ కో!

- మూడున్నరేళ్ల పాలనలో రూ.7వేల కోట్ల బియ్యం హాంఫట్
- రేషన్ బళ్లతో పేదోడి బియ్యాన్ని దోచేస్తున్న జె- గ్యాంగ్
- 5.66 లక్షల టన్నుల బియ్యానికి లెక్కల్లేవని కేంద్ర మంత్రి చెప్పలేదా?
- మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ధ్వజం



అమరావతి (చైతన్యరథం), నవంబర్ 5: ఏ పేదవాడు కూడా ఆకలితో ఉండకూడదనే మహోన్నత లక్ష్యంతో రేషన్ పంపిణీ వ్యవస్థ ఏర్పాటైంది. పేదల ఆకలి తీర్చేందుకు అన్న నందమూరి తారక రామారావు దేశంలోనే తొలిసారిగా రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. అలాంటి మహత్తరమైన పథకాన్ని తమ అవినీతి ఆకలిని తీర్చుకోవడానికి సర్వనాశనం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ రెడ్డికే దక్కుతుందని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ దుయ్యబట్టారు. తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... టీడీపీ హయాంలో రాష్ట్రంలో 1.47 కోట్ల తెల్ల రేషన్ కార్డులుంటే.. వాటిని 1.44 కోట్లకు కుదించారు. కార్డుదారులకు సుమారు 30వేల రేషన్ షాపుల ద్వారా రేషన్ పంపిణీ జరిగేది. ఎక్కడా ఎలాంటి అక్రమాలు లేకుండా రేషన్ డీలర్లు సరుకుల్ని పంపిణీ చేస్తే.. ఇంటింటికీ రేషన్ పేరుతో జగన్ రెడ్డి ఆ వ్యవస్థ మొత్తాన్ని భ్రష్టుపట్టించారు. మూడేళ్ల క్రితం వరకు 95 శాతం వరకు రేషన్ తీసుకుంటే.. దాన్ని 80 శాతానికి పడిపోయేలాచేసి జగన్ రెడ్డి ఆ వ్యవస్థను నాశనం చేశారు. రేషన్ పంపిణీ వ్యవస్థపై జగన్ రెడ్డికి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో దీనినిబట్టే అర్థమవుతోందని తెలిపారు. విలేకరుల సమావేశంలో ఆలపాటి రాజా ఏమన్నారో ఆయన మాటల్లోనే...!

### కేంద్రమంత్రికి ఏం సమాధానం చెబుతారు?

జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రూ.2వేల కోట్ల విలువైన సుమారు 5.66 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం పక్కదారి పట్టాయని కేంద్ర మంత్రి పార్లమెంటులోనే చెప్పారు. ఇప్పటి వరకు మట్టి, ఇసుక, మద్యం మాఫియాలతో ప్రజల్ని దోచుకుతిన్న జగన్ రెడ్డి.. ఇప్పుడు ప్రజల ఆకలి తీర్చే బియ్యాన్ని కూడా అడ్డగోలుగా బొక్కేస్తున్నారు. జగన్‌రెడ్డి మాఫియా పేదల బియ్యాన్ని అడ్డంగా దోచుకుతింటోంది. పేదల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి.. పేదల తిండిని కూడా లాగేసుకోవడం సిగ్గుచేటు. వేలకోట్ల వ్యయంతో ఇంటింటికీ వాహనాలు అన్నారు. వారు వీధి చివరకు బియ్యం తెచ్చి అక్కడకు వచ్చిన వారికే బియ్యం ఇస్తామంటున్నారు. అదే సమయంలో సుమారు 30వేల మంది రేషన్ డీలర్ల పొట్టకొట్టారు. గతంలో డీలర్లు బియ్యం అమ్మకాలతో వచ్చే కమిషన్‌తో కొంతవరకు ఉపాధి పొందేవారు. ఇప్పుడు డీలర్లకు ఉపాధిని దూరం చేశారు. పేదలకు సరుకుల పంపిణీ కూడా సరిగా జరగడం లేదు.

### రేషన్ వాహనాలద్వారానే అక్రమాలు

రేషన్ పంపిణీ వాహనాలతో ఆర్భాటం చేస్తూ.. పేదలకు పంచాల్సిన బియ్యాన్ని వారితోనే కొనుగోలు చేయించి పేదల పొట్ట కొడుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఏపీ నుండి బియ్యం ఎగుమతులు ఏటా 18 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే ఉండగా.. ఇప్పుడు పంటల సాగు తగ్గిందని చెబుతూనే.. ఏకంగా బియ్యం ఎగుమతులు 35లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగాయి. ఇది ఎలా సాధ్యమైందో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి. అది కూడా విజయసాయి రెడ్డి అల్లుడికి చెందిన అరబిందో కంపెనీకి కాకినాడ పోర్టును అప్పగించిన తర్వాతే ఎగుమతులు పెరిగాయి. ఐవరీ కోస్ట్ వంటి ఆఫ్రికా దేశాలకే ఎక్కువగా బియ్యం ఎగుమతి అవుతుండడం పై ప్రజల్లో ఎన్నో అనుమానాలున్నాయి. వాటిని జగన్‌రెడ్డి నివృత్తిచేయాలి. పేదల రేషన్ బియ్యమే ఎక్కువగా ఎగుమతి అవుతున్నాయి. కాకినాడ పోర్టును మాఫియాకు కేంద్రంగా మార్చి స్థానిక ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలోనే ఈదందా మొత్తం నడుస్తోంది. ద్వారంపూడి వెనకుండి నడిపిస్తున్నది సిఎం జగన్‌రెడ్డి కాదా?

### పేదల బియ్యం తినేస్తున్న జగన్ రెడ్డి!

పేదలతినే బియ్యాన్ని కూడా బొక్కేస్తున్న జగన్ రెడ్డి పేదల ముఖ్యమంత్రా? గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రవ్యాప్తంగా రేషన్ బియ్యం అక్రమ రవాణా ఘటనలు ఇప్పుడే ఎందుకు ఎక్కువగా వెలుగులోకి వస్తున్నాయి? పేదలపొట్ట కొడుతూ.. ఆ బియ్యాన్ని అమ్ముకోవడం వాస్తవం కాదా? గుంటూరు జిల్లా నర్సరావుపేట, రొంపిచర్లలో ఎమ్మెల్యే గోపిరెడ్డి అనుచరులు బియ్యం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడడం వాస్తవం కాదా? నర్సరావుపేటలో వైసీపీ నేతల బియ్యం కుంభకోణాన్ని టీడీపీ నేతలు బట్టబయలు చేయడం నిజం కాదా? నిన్నటికి నిన్న తంబళ్ల పల్లెలో కోట్లాది విలువైన రేషన్ సరుకులు అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడ్డాయి. ఇది పేదల నోట్లో మట్టి కొట్టడం కాదా జగన్ రెడ్డీ?

### కేంద్రం ఇచ్చే బియ్యాన్నీ కూడా పంచలేదు!

కేంద్ర ప్రభుత్వం పేదలకు ఉచితంగా బియ్యం ఇస్తుంటే.. ఆ బియ్యాన్ని కూడా పేదలకు పంచకుండా చేతులెత్తేసిన జగన్‌రెడ్డి పేదలకు అండగా ఉన్నానని చెప్పడం సిగ్గుచేటు. కేంద్ర ఇచ్చే బియ్యం తప్ప ఇంకేవరికీ ఇవ్వలేమని మంత్రి అధికారికంగా ప్రకటించారంటే అంతకంటే సిగ్గుమాలినది మరొకటి ఉంటుందా? కరోనా బాధితుల సొమ్మును మింగేసిన జగన్‌రెడ్డి.. పేదల బియ్యాన్ని దోచేయడంలో ఆశ్చర్యం ఏముంది? పేదల తిండిని కూడా తినే దుర్మార్గపు పాలకులను ప్రజలు తరిమికొట్టడం ఖాయం. 2019ముందు వరకు బియ్యం, కందిపప్పు, ఉప్పు, చిరు ధాన్యాలు సహా సుమారు 9 రకాల సరుకులు అందేవి. కానీ.. చంద్రబాబునాయుడు ఏమీ ఇవ్వడం లేదన్న జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక బియ్యం తప్ప ఇంకేమీ ఇవ్వడం లేదన్నది వాస్తవం కాదా? పేదలకు పండగ కానుకలు కూడా అందించి అండగా నిలిచాం. కిలో కందిపప్పు రూ.40 చొప్పున రెండు కిలోలు ఇస్తే.. రూ.67 చేశారు. అది కూడా గత ఏడాదిగా నిలిపేశారు. పంచదార ధరనూ పెంచారు. ఎంతో ఆర్భాటంగా ఉద్ధరించేస్తున్నామని పేపర్లలో యాడ్స్ ఇచ్చుకోవడం తప్ప పేదలకు జగన్‌రెడ్డి చేసిందేమిటి?

### 43వేల కోట్ల సొమ్ము ఏంచేశారు?

సివిల్ సప్లైస్ కార్పొరేషన్ పేరుతో తెచ్చిన రూ.43 వేల కోట్ల సొమ్ము ఏం చేశారో సమాధానం చెప్పాలి. బహిరంగ మార్కెట్లో ధరలు నియంత్రించే పరిస్థితి లేదు. రేషన్ షాపుల్లో సరుకులు ఇచ్చిందీ లేదు. ఇదేనా పేదలకు అండగా నిలవడమంటే? పేదల బియ్యాన్ని బొక్కేసి రూ.7వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిన జగన్‌రెడ్డి ప్రజల్ని ఉద్ధరిస్తానని చెప్పుకోవడం సిగ్గుచేటు. ప్రజా కంటక విధానాలు మానుకోకుంటే ప్రజలు తిరగబడడం ఖాయమని గుర్తుంచుకోవాలి. ప్రతిపక్ష నాయకుడు, జాతీయ స్థాయి నేతపై దాడి జరిగితే.. డీజీపీ స్థాయిలో ఉన్న వ్యక్తి పూలతోపాటు రాయివచ్చిందని చేసిన వ్యాఖ్యలు అతని అసమర్థతకు నిదర్శనం. చట్ట ప్రకారం పని చేస్తే.. ఆ చట్టమే మిమ్మల్ని రక్షిస్తుంది... లేకపోతే న్యాయవ్యవస్థ ముందు సమాధానం చెప్పుకోక తప్పదని మాజీమంత్రి ఆలపాటి పేర్కొన్నారు.

# తెలుగుభాషకు అంతర్జాతీయ గుర్తింపుతెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్

- ఖండాంతరాల్లో తెలుగు కళాసమితి సేవలు అభినందనీయం
- సమితి ఆవిర్భావ వేడుకల్లో టిడిపి సీనియర్‌నేత టిడి జనార్దన్







బహ్రెయిన్: ప్రపంచవ్యాప్తంగా తెలుగువారికి, తెలుగుభాషకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్, ఖండాంతరాల్లో తెలుగుభాష అభివృద్ధికి కృషిచేస్తున్న బహ్రెయిన్ తెలుగు కళాసమితి సేవలు అభినందనీయమని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు టిడి జనార్దన్ కొనియాడారు. బహ్రెయిన్ అదిలియాలో తెలుగు భాష అభ్యున్నతే లక్ష్యంగా కృషి చేస్తున్న తెలుగు కళా సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనార్దన్.. విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. సమితి ఆధ్వర్యాన గత నాలుగురోజులుగా నిర్వహించిన వివిధ పోటీలకు ప్రముఖ కళాకారిణి, ఎల్లా ఆర్ట్ గ్యాలరీ అధినేత శ్రీమతి ఎల్లా దేవి జడ్జిగా వ్యవహరించారు. తెలుగు కళా సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా టిడి జనార్దన్‌ను ఘనంగా సత్కరించారు. తమ సహకారాన్ని అందించిన బహ్రెయిన్ టిడిపి అధ్యక్షుడు రఘునాధ బాబుకు నిర్వాహకులు కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు కళా సమితి అధ్యక్షుడు హరిబాబు, ఉపాధ్యక్షుడుఫణి భూషణ్, ఆవిర్భావ దినోత్వ వేదకల కమిటీ చైర్మన్ జగదీష్, ప్రధాన కార్యదర్శి వంశీ, ట్రెజరర్ మురళి, ప్రో గ్రామ్ కోఆర్డినేటర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరిలో బాదుడే బాదుడు



మంగళగిరి (చైతన్యరథం), నవంబర్ 5: అరాచక వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించి తెలుగు దేశం పార్టీని గెలిపించేందుకు సహకారంఅందించాలని రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు వాక మాధవరావు పిలుపునిచ్చారు. మంగళగిరి పట్టణ, 10 వ వార్డు, పోలేరమ్మ తల్లి గుడి దగ్గర నుండి శనివారం బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనంజయరావ్, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు అరుద్ర భూలక్ష్మి, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ ఇబ్రహీం ,నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి వెలగబాటి విలియం, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దింటి సత్యానందం, పదో వార్డు అధ్యక్షులు కౌతవరపు శ్రీనివాసరావు, పట్టణ తెలుగు యువత కార్యనిర్ణ కార్యదర్శి వంగర హనుమాన్ కుమార్, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ నాగుల్ మీరా, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సుభాని, పట్టణ కమిటీ కార్యనిర్మాణ కార్యదర్శులు కొదమల సురేష్,(సైమన్)నల్లగొండ పరమేశ్వరరావు, కారంపూడి చిరంజీవి, పట్టణ కార్యదర్శి భైరబోయిన శ్రీనివాసరావు, పట్టణ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మల్లెల నాగయ్య ,నియోజకవర్గ అంగన్వాడి కార్య నిర్వాణ కార్యదర్శి దివి లక్ష్మి, నియోజకవర్గ టీఎన్టీయుసి కార్య నిర్వహణ కార్యదర్శి చింత వెంకటేశ్వరరావు, మోడీ తిరుపతయ్య ,పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఊట్ల దుర్గా మల్లేశ్వరి, ఉపాధ్యక్షురాలు కానూరి నాగలక్ష్మి, కార్యదర్శి ఉడత లావణ్య తదితరులు పాల్గొన్నారు.

### రాజధాని అమరావతిలో

# రహదారుల దుస్థితిపై దృష్టి సారించండి

**ఆర్ అండ్ బీ ముఖ్య కార్యదర్శికి యువనేత లోకేష్ లేఖ**



అమరావతి (చైతన్యరథం), నవంబర్ 5: ఎస్ఆర్ఎం విశ్వవిద్యాల యానికి వెళ్లే రహదారి మరీ అధ్వాన్నంగా ఉండటంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది-అధ్యాపకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున తక్షణ మరమ్మతులు చేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆర్ అండ్ బి ముఖ్య కార్యదర్శికి లోకేష్ ఒక లేఖ రాశా రు. రహదారులతోపాటు మౌలిక సదుపాయాలుంటే విద్య,వైద్య ఇతర రంగాలలో ప్రగతి సాధ్యం అవుతుంది. రాష్ట్రంలో గత మూడున్నర ఏళ్లుగా రోడ్ల పరిస్థితి మరీ అధ్వానంగా ఉంది. రాజధాని ప్రాంత మైన అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్శిటీకి వెళ్లే రహదారుల దారుణమైన పరిస్థితి గురించి ప్రత్యేకంగా మీ దృష్టికి తీసుకువచ్చేం దుకు ఈలేఖ రాస్తున్నాను. 2017లో స్థాపించిన యూనివర్సిటీకి వెళ్లే రోడ్ల దయనీయ స్థితి ఆవేదన కలిగిస్తోంది. విద్యార్థులు, తల్లిదం డ్రులు రహదారుల దుస్థితిపై నాకు అనేక ఫిర్యాదులు అందచేశారు. ఆ మార్గంలో వెళ్లాలంటే భయంగా ఉందని వారంతా ఆందోళన చెందుతున్నారు. తరచూ ప్రమాదాలు, వాహనాలు దెబ్బతినడం వంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. అధ్వానమైన రోడ్ల వల్ల ప్రయాణ సమయం అధికమై విద్యార్థులు, బోధనా సిబ్బంది అమూల్యమైన సమయం కూడా వృథా అవుతోంది.మీరు స్పందించి, తక్షణమే రోడ్లకు మరమ్మతులు చేయించాలని లోకేష్ విజ్ఞప్తి చేశారు.

## గుంతలు పూడ్చటం చేతగానోళ్లు...

# రోడ్ల విస్తరణ చేస్తారా?



- ఇప్పటంలో రోడ్డు విస్తరణ చేయమని ఎవరడిగారు?
- జనసేన సభకు స్థలం ఇచ్చారన్న కక్షతోనే కూల్చివేతలు
- దాడులు చేయటం, రాళ్లేయటం వైఎస్ కుటుంబానికి అలవేట
- గుంటూరు పార్లమెంటు టిడిపి అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్

అమరావతి(చైతన్యరథం), నవంబర్ 5: రాష్ట్రంలోని రోడ్లపై గుంతల్ని పూడ్చడం చేతగాని దద్దమ్మ ప్రభుత్వం రోడ్డు విస్తరణ పేరుతో ఇప్పటంలో ఇళ్లు కూల్చడం దుర్మార్గమని మాజీ ఎమ్మెల్యే, గుంటూరు పార్లమెంటుపార్టీ అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్ మండిపడ్డారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... టీడీపీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ఇప్పటంలో 120అడుగులు రోడ్డు విస్తరణ చేయమని ఎవరడిగారు? జనసేన సభకు భూములిచ్చారన్న కక్ష్యతోనే ఒక సామాజికవర్గం వారి ఇళ్లు కూల్చారు. రాష్ట్రంలో రోడ్ల దుస్థితి ముఖ్యమంత్రికి తెలీదా? గుంతల్లో పడి వైసీపీ కార్పోరేటర్ చనిపోయింది వాస్తవం కాదా? మీకు చేతనైనే రోడ్లపై ఉన్న గుంతలు పూడ్చండి. రాజదాని అమరావతిలో సీడ్ యాక్సిస్ రోడ్డు విస్తరణ పనులు జరగకుండా కోర్టుకెళ్లిన ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి... మారుమూల గ్రామంలో రోడ్డు విస్తరణ పేరుతో పేదల ఇళ్లు కూల్చటం కక్షపూరిత వైఖరితోనేనని అన్నారు. విలేకరుల సమావేశంలో శ్రావణ్ కుమార్ ఏమన్నారో ఆయన మాటల్లోనే...!

### నియోజకవర్గ ప్రజలకు ఆర్కే చేసిందేమిటి?

ఎమ్మెల్యే ఆర్కే గత 40నెలలుగా ప్రజలకు మొహం చాటేయటం తప్ప నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏంటి? కూల్చడం వైసీపీ ప్రభుత్వ పేటెంట్ హక్కులా భావిస్తున్నారు. అక్రమ కట్టడమని ప్రజావేదిక కూల్చిన సీఎం, మూడున్నరేళ్లలో ఎన్ని అక్రమ కట్టడాలు కూల్చారు? ప్రజా వేదిక అక్రమ కట్టడం అయితే దానికి అనుమతిల్చిన అధికారులపై చర్యలు ఎందుకు చర్యలు తీసుకోలేదు. చంద్రబాబునాయుడుపై కక్షతోనే ప్రజావేదికను కూల్చేవేశారు. దాడులు చేయటం, రాళ్లు వేయించటం రాజశేఖర్ రెడ్డి కుటుంబ పేటెంట్ హక్కు. నాడు నంద్యాల సభలో ప్రధాని పీవీ నరసింహరావుపై రాజశేఖర్ రెడ్డి రాళ్లు వేయించారు. సీఎం పదవి కోసం హైదరాబాద్ లో వైయస్ మత ఘర్షణలు సృష్టించారని మాజీ ముఖ్యమంత్రి చెన్నారెడ్డే స్వయంగా చెప్పారు. గతంలో చంద్రబాబు నాయుడి అమరావతి పర్యటనలో చెప్పులు, రాళ్లు వేయించారు. చంద్రబాబు ఇంటిపై దాడి చేసిన జోగి రమేష్ కి మంత్రి పదవి ఇచ్చారు. అమరావతి రైతులపై రాళ్లు వేయించారు. నందిగామలో చంద్రబాబు నాయుడుపై జరిగిన రాళ్ల దాడిలో ఘటనలో పూలలో రాళ్లు ఉన్నాయని విజయవాడ సిపి విచిత్రమైన ప్రకటనలు చేస్తూ నిందితుల్ని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారు. రాళ్లు వేసినవారు స్థానిక వైసీపీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అనుచరులు. వారి ఫోటోలతో సహా పోలీసులు ఫిర్యాదు చేశాం. కానీ పోలీసులు మాత్రం పక్కదారి పట్టిస్తున్నారు. చంద్రబాబునాయుడి విశాఖ పర్యటనలో కోడిగుడ్లతో దాడికి ప్రయత్నించారు. దాడులు, దౌర్జన్యాలు పులివెందుల సంస్కృతి. నచ్చని వాళ్ల మీద దాడులు, దౌర్జన్యం చేయటం వైసీపీకి దినచర్యగా మారింది. వైసీపీ నేతలు బూతులు తిట్టడం తప్ప విధాన పరమైన అంశాలు మాట్లాడలేరు. వైసీపీ అరాచక పాలనకు కాలం చెల్లింది. ఎన్నికలు ఎప్పుడొచ్చినా వైసిపికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు.

# రైతు సమస్యలపై ధర్మవరంలోనూ పోరాటం

- పాదయాత్ర లేదా నిరంతర ఆందోళనలు
- ధర్మవరంలో టీడీపీ జెండా ఎగరాల్సిందే
- పార్టీ కేడర్‌తో పరిటాల శ్రీరామ్ సమాలోచనలు



ధర్మవరం(చైతన్యరథం), నవంబర్ 5: భారీ వర్షాలతో పంటలు కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్న రైతులకు అండగా రాప్తాడు నియోజకవర్గంలో మాజీ మంత్రి పరిటాల సునీత తరహాలో పోరాటం చేయాలని ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ భావిస్తున్నారు. ఇప్పటికే పరిటాల సునీతపాదయాత్ర ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో ధర్మవరం నియోజకవర్గంలో కూడా ఇలాంటి పోరాటమే చేయాలనే యోచనలో శ్రీరామ్ యోచిస్తున్నారు. తాజాగా ధర్మవరం రూరల్ మండల నాయకులతో అనంతపురంలోని తన స్వగృహంలో శ్రీరామ్ సమావేశమయ్యారు. పార్టీ సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, వివిధ విభాగాల నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. గ్రామాల్లో రైతుల పరిస్థితి గురించి శ్రీరామ్ ఆరా తీశారు. భారీ వర్షాలు ఓ వైపు, సకాలంలో కురవాల్సిన వర్షం రాక పోవడం ఇంకో వైపు ఇలా వివిధ రూపాల్లో రైతులు పంటలు నష్టపోయారన్నారు. ప్రస్తుతం వేరుసెనగ దిగుబడి కూడా అంతంతమాత్రంగానే ఉందని నాయకులు శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లారు.

ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు ధైర్యం చెబుతూ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా పాదయాత్ర చేస్తే ఎలా ఉంటుందని శ్రీరామ్ నాయకులతో చర్చించారు. దీనికి నాయకులంతా శ్రీరామ్ అభిప్రాయంతో ఏకీభవించారు. ధర్మవరంలో ఎమ్మెల్యే గుడ్‌మార్నింగ్ అంటూ జనం మధ్య హడావుడి చేయడం తప్ప.. కష్టాల్లో ఉన్నరైతులను ఆదుకోవడం కాని.. కనీసం పరామర్శించిన దాఖలాలు లేవన్నారు. కెమెరాల ముందు ఏదో షో చేస్తూ తన అనుచరుల ద్వారా భూదందాలకే పరిమిత మవుతున్నారని శ్రీరామ్ అన్నారు. ఇలాంటి సమయంలో గ్రామాల్లో రైతుల పక్షాన నిలిచేందుకు త్వరలోనే ఒక కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని శ్రీరామ్ సూచించారు.

### విబేధాలు వీడి.. పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయండి

ఎన్నికలు సమీపిస్తున్నా ఇంకా కొందరు నేతలు ఎప్పుడో ఎన్నికలు ఉన్నాయన్న ధోరణిలో ఉన్నారని... ఇది ఏమాత్రం సరికాదన్నారు. గతంలో కొందరి వలన పార్టీకి దూరమైన వారందర్నీ మళ్లీ కలుపుకుని పని చేయాలని నాయకులకు సూచించారు. ఈసారి కచ్చితంగా వైసీపీని ఓడించి ధర్మవరంలో టీడీపీ జెండా ఎగురవేయాలన్నారు. ముఖ్యంగా నాయకులు విభేదాలు వీడి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటిపై పోరాటాలు చేయాలని.. అసరమైన సందర్భంలో నేను కూడా మీతో వస్తానన్నారు. ఇక నుంచి పార్టీలో ఎక్కడా అలసత్వం కనిపించకూడదని నాయకులతో శ్రీరామ్ పేర్కొన్నారు.

# బిఎస్ఎన్ ఎల్ కార్యాలయంలో అక్రమ నిర్మాణాలా?

## మున్సిపల్ అధికారులు ఏం చేస్తున్నారు? • కమిషనర్‌ను నిలదీసిన కందుకూరు ఇన్చార్జి ఇంటూరి





కందుకూరు(చైతన్యరథం), నవంబర్ 5: కందుకూరు పోస్టాఫీస్ సెంటర్‌లోని బిఎస్ ఎన్ఎల్ కార్యాలయ ఆవరణలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తంచేశారు. పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ఇతర నాయకులతో కలిసి అక్రమనిర్మాణాలు సాగుతున్న తీరును శనివారంఆయన పరిశీలించారు. అనంతరం ఈఅక్రమ నిర్మాణంపై మున్సిపల్ కమిషనర్ మనోహర్‌కు ఫిర్యాదుచేశారు. కేంద్ర ప్రభుత్వ రంగసంస్థ అయిన బిఎస్ఎన్ఎల్ కార్యాలయ ఆవరణలో ఎలాంటి అనుమతులు లేకుండా, సైడ్ కాలువను ఆనుకుని సెట్‌బ్యాక్ ఏరియాలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని కమీషనర్ దృష్టికి తీసుకొచ్చారు. మున్సిపల్ ఆఫీస్‌కి సమీపంలోనే అక్రమ నిర్మాణం జరుగుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని కమిషనర్‌ను ప్రశ్నించారు. తక్షణమే నిర్మాణాల్ని నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు నాగేశ్వరరావు ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వరంగ సంస్థ ఆస్తులకే రక్షణలేకపోతే ఇకసామాన్యుల పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఆస్తులతో పాటు ప్రజల ఆస్తులకు కూడా రక్షణలేదని తెలిపారు. ఈ కబ్జా కోరు ప్రభుత్వానికి ప్రజలు బుద్ధిచెప్పే సమయం ఆసన్నమైందని ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## అరాచక పాలనపై ప్రజా తిరుగుబాటు తప్పదు

- ఫ్రస్టేషన్‌తోనే టిడిపి అధినేతపై వైసిపి మూకల దాడి
- చంద్రబాబు సభలకు ప్రజలు పోటెత్తుతుంటే... జగన్ సభల నుంచి జనం పారిపోతున్నారు!
- టిడిపి వాణిజ్య విభాగం నేత బోళ్ల వెంకటరమణ



రాజోలు (చైతన్యరథం), నవంబర్ 5: జగన్మోహన రెడ్డి అరాచక పాలనపై ప్రజలు విసిగిపోయారని, ఏ క్షణానైనా ప్రజా తిరుగుబాటు తప్పదని తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ల వెంకటరమణ హెచ్చరించారు. అధినేత చంద్రబాబునాయుడు నందిగామ పర్యటనలో ఉన్న సమయంలో రాళ్ళ దాడి చేయడం, అంతకు ముందు రోజే పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడిని అక్రమంగా అరెస్టు చేయడం వంటి ఘటనలు వైసీపీ ప్రభుత్వ అసమర్ధ పాలనకు నిదర్శనంగా వెంకటరమణ వ్యాఖ్యానించారు. శనివారం రాజోలులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తప్పుడు వాగ్దానాలతో ఒక్క ఛాన్స్ ఇవ్వమని అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ప్రజా సమస్యలను గాలికొదిలి కక్షసాధింపు చర్యల్లో నిమగ్నమయ్యారన్నారు. దోపిడీ ఎజెండాతో అభివృద్ధిని పాతాళానికి తొక్కేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని మండిపడ్డారు. చేతకాని పాలనతో ప్రజల్లో వ్యతిరేకత పెరగడంతో అసహనంతో టిడిపి నేతలపై దాడులు, వేధింపులకు దిగజారుతున్నారని ఆయన దుయ్యబట్టారు. ప్రజావేదిక కూల్చివేతతో ప్రారంభమైన జగన్ రెడ్డి విధ్వంసం ఇప్పుడు తనను ప్రశ్నించే వారి ఇండ్లను కూల్చే వరకూ వచ్చిందని అన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ఐటి మంత్రిగా ఉన్న యువనేత లోకేష్ వేలకోట్ల రూపాయల విలువైన ఐటి కంపెనీలను రాష్ట్రానికి రప్పించి యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తే... నేడు అవన్నీ ఒక్కొక్కటిగా రాష్ట్రం వదిలిపోయాయని తెలిపారు. దీంతో యువత విధిలేని పరిస్థితుల్లో ఉపాధి అవకాశాలు వెతుక్కుంటూ హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, ఢిల్లీ వంటి నగరాలకు వలసపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. నాడు పాదయాత్రలో ముద్దులు పెట్టిన జగన్ రెడ్డి ఇప్పుడు అధిక ధరలు, పన్నులు, ఛార్జీలతో ప్రజల్ని గుద్దులు గుద్దుతున్నాడని మండిపడ్డారు. ప్రజలు తిరగబడతారనే భయంతో ఇప్పుడు తాడేపల్లికే పరిమితమైన జగన్ ప్రజల్లోకి తప్పనిసరిగా రావాల్సి వస్తే చుట్టూ పరదాలు కట్టుకుని పర్యటనలు చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. టిడిపి అధినేత చంద్రబాబు పర్యటనలకు ప్రజలు నీరాజనాలు పడుతుంటే...జగన్ సభల నుంచి జనం గోడలుదూకి పారిపోతున్నారని బోళ్ల వెంకటరమణ పేర్కొన్నారు.

## జగన్‌రెడ్డి రౌడీయిజానికి భయపడబోం!

- రెట్టించిన ఉత్సాహంతో అధినేత పోరాటం
- అరాచకపాలనను అంతమొందించేదాకా రాజీలేని పోరు
- టిడిపి అధికార ప్రతినిధి ఆనందసాగర్ ధ్వజం



కాట్రేనికోన(చైతన్యరథం), నవంబర్ 5: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తూ రాక్షసపాలన సాగిస్తున్నారని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనంద్‌సాగర్ ధ్వజమెత్తారు. శనివారం సాయంత్రం కాట్రేనికోనలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ప్రజలు సమైక్యంగా నిలచి అరాచక పాలనకు ముగింపు పలకాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో సమస్యలపై పోరాడటం ప్రతిపక్షం బాధ్యత, దీనిని జగన్మోహన్‌రెడ్డి తట్టుకోలేక అక్రమ కేసులు, వేధింపులతో భయభ్రాంతులను చేస్తూ రాష్ట్రాన్ని రావణా కాష్టంలా మార్చేస్తున్నారని సాగర్ ధ్వజమెత్తారు. నిన్న నందిగామలో ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు రోడ్డుషోలో విద్యుత్ నిలిపివేసి రాళ్లతో దాడి చేశారు, మొన్నజనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ను అంతమందించేందుకు ఆయన ఇంటి వద్ద గూండాలతో రెక్కీ నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకుల ప్రాణాలకు భద్రత లేదని ఆందోళన వ్యక్తంచేశారు. ఇదివరకెన్నడూ లేనివిధంగా జగన్మోహన్‌రెడ్డి పాలనలో పోలీసులు ప్రభుత్వానికి బానిసల్లా పనిచేస్తున్నారని దుయ్యబట్టారు. సీఎం ఆదేశాలతో పోలీసులు అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ ప్రతిపక్ష నేతలను, ప్రశ్నించే గళాలను వేధింపులకు గురిచేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో రౌడీ రాజ్యం తప్ప ప్రజాస్వామ్య పాలన లేదని అన్నారు. చరిత్రలో హిట్లర్ లాంటి నియంతలే కాలగర్భంలో కలిసిపోయారని, జగన్మోహన్‌రెడ్డి వారికంటే గొప్పవాడేమీ కాదని అన్నారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని వారి సంక్షేమం కోసం ఉపయోగించడం మాని పోలీసు రాజ్యంతో జనానికి నరకం చూపిస్తున్నారని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైసిపి రాక్షస ప్రభుత్వానికి బుద్ధిచెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ ఉడత ఊపులకు టిడిపిలో కార్యకర్త కూడా భయపడపోరని, తమ అధినేత చంద్రబాబునాయుడు రెట్టింపు శక్తితో ప్రభుత్వ అరాచకాలపై పోరాటం కొనసాగిస్తారని తెలిపారు. చంద్రన్న నేతృత్వంలో తామంతా అరాచకపాలనను ప్రజాక్షేత్రంలో ఎండగట్టితీరుతామని, తప్పుడు కేసులు, వేధింపులకు భయపడేది లేదని ఆనంద్ సాగర్ స్పష్టంచేశారు.

జాతీయం

NATIONAL NEWS



# ఈడబ్ల్యుఎస్ కోటాపై రేపు సుప్రీం కీలకతీర్పు

## 10శాతం రిజర్వేషన్‌పై భిన్నవాదనలు

న్యూఢిల్లీ: ఆర్థికంగా బలహీనవర్గాల వారికి (ఈడబ్ల్యుఎస్) 10% కోటా రిజర్వేషన్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు సోమవారం తీర్పువెలువరించనుంది. ప్రధానన్యాయమూర్తి ఉదయ్ ఉమేష్ లలిత్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఈ కేసులో తీర్పును వెలువరిస్తుంది. విద్యాసంస్థల్లో అడ్మిషన్లు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఆర్థికంగా బలహీనవర్గాల (ఈడబ్ల్యుఎస్) వ్యక్తులకు 10శాతం రిజర్వేషన్లు కల్పించే 103వ రాజ్యాంగ సవరణ చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు సోమవారం తీర్పు వెలువరించనుండటంతో దేశవ్యాప్తంగా కోట్లాదిమంది అగ్రవర్ణ పేదలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయబడిన నవంబర్ 7నాటి కాజ్‌లిస్ట్ ప్రకారం చీఫ్ జస్టిస్ ఉదయ్ ఉమేష్ లలిత్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఈ విషయంలో తీర్పును వెలువరిస్తుంది. అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాతో సహా సీనియర్ న్యాయవాదుల వాదనలను విన్న తర్వాత ఈడబ్ల్యుఎస్ కోటా రాజ్యాంగం యొక్క ప్రాథమిక నిర్మాణాన్ని ఉల్లంఘిస్తుందా అనే చట్టపరమైన ప్రశ్నపై సెప్టెంబర్ 27న సుప్రీంకోర్టు రిజర్వ్ చేసింది. విద్యావేత్త మోహన్ గోపాల్ సెప్టెంబర్ 13న న్యాయమూర్తులు దినేష్ మహేశ్వరి, ఎస్ రవీంద్ర భట్, బేల ఎం త్రివేది, జెబి పార్దివాలాలతో కూడిన ధర్మాసనం ముందు వాదనలు వినిపించారు. ఈడబ్ల్యుఎస్ పేరుతో కోటా సవరణ మోసపూరితమైనదని ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్ భావనను నాశనం చేయడానికే ఈ ఎత్తుగడ అని అన్నారు. తమిళనాడు, సీనియర్ న్యాయవాది శేఖర్ నఫాడే కూడా ఈ డబ్ల్యుఎస్ కోటాను వ్యతిరేకించారు, ఆర్థిక ప్రమాణాలు వర్గీకరణకు ప్రాతిపదిక కాలేవు, ఈ రిజర్వేషన్‌ను సమర్థించాలని నిర్ణయించుకుంటే సుప్రీంకోర్టు ఇందిరా సాహ్ని (మండల్) తీర్పును పునఃపరిశీలించవలసి ఉంటుందని అన్నారు. మరో వైపు అప్పటి అటార్నీ జనరల్ , సొలిసిటర్ జనరల్ సవరణను సమర్థించారు. దీని ప్రకారం ఇచ్చిన రిజర్వేషన్లు గతానికి భిన్నంగా ఉన్నాయని, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల కోసం ఉద్దేశించిన 50శాతం కోటాకు భంగం కలిగించకుండా ఈ కోటా ఇచ్చారని చెప్పారు. అందువల్ల సవరించిన నిబంధన రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణాన్ని ఉల్లంఘించదని వారు చెప్పారు. రాజ్యాంగ సవరణ (103వ) చట్టం 2019 చెల్లుబాటును సవాలు చేస్తూ 2019లో 'జన్హిత్ అభియాన్' దాఖలు చేసిన ప్రధాన పిటిషన్‌తో సహా 40 పిటిషన్లను సుప్రీంకోర్టు విచారించింది. ఈడబ్ల్యుఎస్ కోటా చట్టాన్ని సవాలు చేస్తూ పెండింగ్‌లో ఉన్న కేసులను వివిధ హైకోర్టుల నుంచి ఉన్నత న్యాయస్థానానికి అధికారిక ప్రకటన కోసం బదిలీ చేయాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వం కొన్ని పిటిషన్లు దాఖలు చేసింది. అడ్మిషన్లు, ఉద్యోగాలలో ఈడబ్ల్యుఎస్ కి 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే కేంద్రం నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై వెలువడే తీర్పు కోసం దేశవ్యాప్తంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు ఉత్సుకతతో ఎదురుచూస్తున్నాయి.

# జాక్‌పాట్ కొట్టిన ఆటో డ్రైవర్‌కు అడుగడుగునా కష్టాలు

తిరువనంతపురం: కేరళలో ఇటీవల లాటరీలో 25 కోట్లరూపాయల జాక్ పాట్ కొట్టిన ఓ ఆటోడ్రైవర్‌కు ఇప్పుడు కష్టాలు మొదలయ్యాయి. రెండు నెలల కిందట కేరళలో ప్రభుత్వ లాటరీలో జాక్‌పాట్ కొట్టిన అనూప్ బి నానా తంటాలు పడుతున్నాడు.

లాటరీ గెల్చిన తర్వాత ఈ 32 ఏళ్ల ఆటో డ్రైవర్ జీవన గమనం అనూహ్యంగా మారిపోయింది. నిన్నమొన్నటివరకు తనపై ఎంతో ఆప్యాయత చూపిన చాలా మంది స్నేహితులు, బంధువులు ఆయన మీద అసంతృప్తిగా ఉన్నారు. ఆయన ఎవరిని కలిసినా దాదాపు అందరూ తమకు కొంత డబ్బులు కావాలని అడుగుతున్నారు. ఒకప్పుడు నాకు సన్నిహితులైన వాళ్లు ఇప్పుడు నాతో మాట్లాడటం మానేశారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. అనూప్ సెప్టెంబర్ నెలలో 25 కోట్ల రూపాయల లాటరీ గెలుచుకున్నారు. దీంతో ఆయన దేశమంతటా పతాక శీర్షికల్లోకి ఎక్కారు. కేరళలో ఇప్పటివరకూ అతి పెద్ద లాటరీ మొత్తం ఇదే. దేశంలోని చాలా రాష్ట్రాల్లో లాటరీని నిషేధించారు. అయితే కేరళ సహా కొన్ని



రాష్ట్రాల్లో కఠిన నియంత్రణలతో లాటరీకి అనుమతి ఉంది. అనూప్ తనకు లాటరీ తగిలిన మరికొన్ని రోజుల తర్వాత చెప్పిన మాటలు వైరల్ అయ్యాయి. ఈసారి డబ్బుల కోసం నన్ను, నా కుటుంబాన్ని వేధించటం ఆపండి అంటూ వీడియోలో కోరడమే దీనికి కారణం. అసలు తనకు ఆ జాక్‌పాట్ తగలకుండా ఉంటే బాగుండేదని అనిపించిందని అనూప్ చెప్పడం చూస్తే ఆయన ఎన్ని ఇబ్బందులు పడుతున్నాడో అర్థమవుతుంది. లాటరీ గెలిచిన వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పన్ను కట్టాల్సి ఉంటుంది. సెప్టెంబర్‌లో తగిలిన జాక్‌పాట్ ఆయన జీవితాన్ని ఎంతగా మార్చేసిందంటే.. తేరుకోవడానికి ఇంకా కష్టపడుతున్నారు. అనూహ్యంగా డబ్బు వచ్చాక మీ పట్ల జనం వైఖరి రాత్రికి రాత్రి మారిపోతుందని అనూప్ చెప్పాడు.

అనూప్‌కు జాక్‌పాట్ తగిలిందన్న ప్రకటన తర్వాత వారాల్లో ఆయన ఇల్లు, పరిసర ప్రాంతాలు.. సాయం కోరుతూ వస్తున్న వందలాది మందితో కిటకిటలాడింది. బ్యాంకులు, బీమా ఏజెంట్ల నుంచి చాలా ఫోన్ కాల్స్ వచ్చాయి. ఒక సినిమాకు డబ్బులు పెట్టాలని అడుగుతూ చెన్నై నుంచి ఒక బృందం వచ్చింది' అని తెలిపారు. సాయం కోసం ఇలాంటి వినతులే కాకుండా.. ఆ డబ్బులో తమకూ వాటా వస్తుందనే వారితో కూడా తాము ఇబ్బందులు ఎదుర్కొన్నామని అనూప్, ఆయన భార్య మాయ ఒక ప్రముఖ వార్తాసంస్థతో తమ గోడు వెళ్లబోసుకున్నారు.






# రష్యన్ నైట్ క్లబ్‌లో అగ్నిప్రమాదం

## 13మంది దుర్మరణం

కోస్ట్రోమా (రష్యా): రష్యా నైట్‌క్లబ్‌లో సంభవించిన అగ్నిప్రమాదంలో 13మంది దుర్మరణం పాలయ్యారు. ఒక బార్ అండ్ రెస్టారెంట్‌లో పెద్ద డ్యాన్స్ ఫ్లోర్‌తో కూడిన పాలిగాన్ వినోద వేదిక వద్ద తెల్లవారు జామున 2.30 గంటలకు మంటలు చెలరేగాయి. ఒక వ్యక్తి పైకప్పుపై ఫ్లేర్ గన్ కాల్చడంతో ఈ మంటలు సంభవించాయి. శనివారం తెల్లవారు జామున రష్యాలోని కోస్ట్రోమా నగరంలో రద్దీగా ఉండే నైట్ క్లబ్‌లో మంటలు చెలరేగడంతో 13 మంది మరణించారని అధికారులు తెలిపారు. మాస్కోకు ఈశాన్యంగా దాదాపు 300 కి.మీ (190 మైళ్లు) దూరంలో ఉన్న కోస్ట్రోమాలో సంభవించిన అగ్నిప్రమాదంపై ప్రత్యక్ష సాక్షి కథనం ప్రకారం ప్రమాదం సంభవించాక గది తీవ్రమైన పొగతో నిండిపోయింది, అక్కడ ఉన్నవారి నిష్క్రమణలను చూడటం కూడా కష్టంగా ఉంది. ఒకరినొకరు తోసుకుంటూ భయాందోళనలతో పరుగులు తీశారని ప్రముఖ వార్తాసంస్థ వెల్లడించింది. సోషల్ మీడియాలో పోస్ట్ చేయబడిన వీడియో ఫుటేజ్‌లో పైకప్పుపై ఉన్న మంట నుండి బయటికి విస్తరిస్తున్న దట్టమైన పొగ పెద్ద మేఘంలా కనిపిస్తోంది. ఆ సమయంలో ప్రజలు అరవడం కన్పించింది. భవనం నుంచి 250 మందిని ఖాళీ చేయించినట్లు రెస్క్యూ అధికారులు తెలిపారు. మంటలు చాలా భయంకరంగా ఉన్నాయి, ఒకేసారి అన్ని వైపులా కాలిపోయాయని మరొక ప్రత్యక్షసాక్షి తెలిపారు. మంటలు 3,500 చదరపు మీటర్ల విస్తీర్ణంలో విస్తరించగా, ఆర్పడానికి ఐదు గంటల సమయం పట్టింది. ఈ ఘటనకు సంబంధించి 23 ఏళ్ల యువకుడిని అదుపులోకి తీసుకున్నట్లు దర్యాప్తు అధికారులు తెలిపారు. 2009లో పెర్మ్ నగరంలోని లేమ్ హార్స్ నైట్‌క్లబ్‌లో మంటలు చెలరేగడంతో 156 మంది చనిపోయారు. తరచూ మంటలు సంభవించే రష్యాలో కఠినమైన అగ్నిమాపక భద్రతా చట్టాలు అవసరమని స్థానికులు భావిస్తున్నారు. స్థానిక అధికారులు సోమవారం సంతాప దినంగా ప్రకటించారు.

# నిమిషంలో 1140 చప్పట్లతో గిన్నిస్ రికార్డు



వాషింగ్టన్ : యుఎస్ కు చెందిన ఒక యువకుడు నిమిషంలో 1140 చప్పట్లు కొట్టి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సృష్టించాడు. 20 ఏళ్ల డాల్టన్ మేయర్ సెకనుకు 19 చొప్పున ఒక నిమిషంలో 1,140 సార్లు క్లాప్స్ కొట్టి ఇప్పటికే ఉన్న గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ను బద్దలు కొట్టాడు. గతంలో ప్రపంచంలో అత్యంత వేగవంతమైన క్లాపర్ అయిన ఎలీ బిషప్‌ను మేయర్ అధిగమించాడు. డావెన్‌పోర్ట్ కు చెందిన డాల్టన్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రకారం ప్రాథమిక పాఠశాలలో ఒక నిమిషంలో అత్యధిక చప్పట్లు కొట్టిన రికార్డును నమోదుచేశాడు.

క్వాడ్-సిటీ టైమ్స్ కథనం ప్రకారం మిస్టర్. మేయర్ స్పీడ్ క్లాప్‌ని మొదటిసారిగా బహిర్గతం చేసింది ప్రాథమిక పాఠశాలలో. అతను యూట్యూబ్‌లో స్క్రోల్ చేస్తున్నప్పుడు చూసి తాను ఎందుకు అలాచేయకూడదని ప్రయత్నించాడు. ఆ వీడియో తనకు స్పీడ్ క్లాప్‌ని నేర్చుకునేలా చేసిందని, అది సహజంగానే వచ్చిందని మేయర్ చెప్పాడు.

ఇది నాకు సహజంగా వచ్చింది, నేను ప్రాక్టీస్ చేయనవసరం లేదని తెలిపాడు. మేయర్ మణికట్టు-చప్పట్లు కొట్టే పద్ధతిని ఎలి బిషప్ కనుగొన్నారు. అతను గతంలో ఒక నిమిషంలో అత్యధిక చప్పట్లు కొట్టిన రికార్డును (1,103) కలిగి ఉన్నాడు. మణికట్టు, వేళ్లను ఉపయోగించి చప్పట్లు కొట్టడం ఆయన ప్రత్యేకత. అరచేతులపై మాత్రమే వేళ్లు కాకుండా మణికట్టుతో చప్పట్లు కొట్టడం అరుదు.

# నన్ను హతమార్చేందుకు ఆర్మీ ఆఫీసర్ కుట్ర

## ఇమ్రాన్ ఖాన్ సంచలన ఆరోపణలు.. కొట్టిపారేసిన పాకిస్థాన్ ఆర్మీ



ఇస్లామాబాద్: తనను హతమార్చేందుకు కుట్ర పన్నిన ముగ్గురిలో ఒక సీనియర్ ఆర్మీ అధికారి కూడా ఉన్నారని ఇమ్రాన్ ఖాన్ సంచలన ఆరోపణలు చేశారు. అయితే దీనిపై తీవ్రంగా ప్రతిస్పందించిన పాకిస్థాన్ ఆర్మీ బహిష్కృతుడైన ప్రధాని వ్యాఖ్యలు నమ్మదగినవి కావని కొట్టిపారేసింది. అసూయతో తమ సిబ్బందిని ఏమైనా పర్వాలేదనే భావనతో ఆయన ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడింది. ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్, అంతర్గత మంత్రి రాణా సనావుల్లా, మేజర్ జనరల్ ఫైసల్ నసీర్‌లు గతంలో మాదిరిగానే తనను హత్య చేసేందుకు ఒక దుష్ట కుట్రలో భాగమయ్యారని ఆరోపిస్తూ ఆసుపత్రి నుండి ఖాన్ చేసిన ప్రసంగానికి ప్రతిస్పందనగా ఆర్మీ రాత్రి పొద్దుపోయాక ప్రకటన విడుదల చేసింది. నన్ను చంపేందుకు నలుగురు వ్యక్తులు పథకం వేశారు. నేను వీడియో తీసి ఆ వ్యక్తుల పేర్లతో విదేశాల్లో దాచాను అని పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ ఛైర్మన్ ఇమ్రాన్ ఖాన్ చెబుతూ తనకు ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే దానిని విడుదల చేస్తానని తెలిపారు. దానికి సైన్యం స్పందిస్తూ సంస్థ, ప్రత్యేకించి ఒక సీనియర్ ఆర్మీ అధికారిపై ఆయన చేసిన వ్యాఖ్యలు బాధ్యతారహితమైనవని పేర్కొంది. నిరాధార ఆరోపణలు చాలా విచారకరం, తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. మిలటరీని లేదా దాని సైనికులను పరువు తీయడానికి ఎవరికీ అనుమతిలేదు... ఇమ్రాన్ ఆరోపణలు దృష్టిలో ఉంచుకుని ఈ అంశంపై దర్యాప్తు చేయాలని పాకిస్థాన్ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఎటువంటి ఆధారాలు లేకుండా మిలటరీ అధికారులపై పరువు నష్టం, తప్పుడు ఆరోపణలకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు ప్రారంభించాలని కూడా ప్రభుత్వాన్ని కోరింది. 70 ఏళ్ల ఇమ్రాన్ ఖాన్‌పై ఇద్దరు ముష్కరులు బుల్లెట్లు పేల్చడంతో ఆయన కుడి కాలికి గాయమై ప్రస్తుతం చికిత్సపొందుతున్నారు.

## మూడున్నరేళ్లలో కనీసం డ్రైనేజీ పనులు చేపట్టలేని దద్దమ్మ ప్రభుత్వం వైసీపీ : జయమంగళ



కైకలూరు (చైతన్యరథం) నవంబరు 05: రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా శనివారం ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం మండవల్లి మండలం నందిగామలంక గ్రామంలో మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ జయమంగళ వెంకటరమణ పర్యటించారు. ఈ సందర్భంగా జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ... మా ప్రభుత్వం హయాంలో వేల కోట్ల నిధులు ఖర్చు చేసి ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సీసీ రోడ్లు రాష్ట్రవ్యాప్తంగా నిర్మించడం జరిగిందని, ఈ వైసీపీ ప్రభుత్వం గద్దినెక్కి మూడున్నర సంవత్సరాల్లో కనీసం డ్రైనేజీ పనులు కూడా చేపట్టలేదన్నారు. ఇళ్ల స్థలాలు లోతట్టు ప్రాంతంలో కేటాయించి లబ్ధిదారులపై అధికభారం మోపారని అన్నారు. నీట మునిగిన స్థలాల్లో ఇళ్లు ఎలా నిర్మించుకుంటారని ప్రశ్నించారు. ఎస్సీ ఎస్టీలకు అనేక ప్రభుత్వ పథకాలు చేపట్టి టీడీపీ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలిచిందని, బీసీలకు ఆదరణ పథకం ద్వారా కులవృత్తుల పరికరాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఏ ఒక్క సంక్షేమ కార్యక్రమం చేయకపోయినా ప్రజలపై పన్నులు వేసి దోచుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ ప్రధానకార్యదర్శి పళ్లెం ఏడుకొండలు, గ్రామపార్టీ అధ్యక్షులు వంగలపాటి నాగరాజు, మాజీ ఎంపీటీసీ వంగలపాటి ఉషారాణి, రాష్ట్ర తెలుగురైతు అధికారప్రతినిధి సయ్యపరాజు గుర్రాజు, రాష్ట్ర వాణిజ్యవిభాగం ప్రధానకార్యదర్శి పైడిమర్రి జె.ఎస్ మాల్యాద్రి, రాష్ట్ర యాదవ సాధికార కమిటీ కార్యదర్శి తలారి రాజేష్, జిల్లా తెలుగుయువత కార్యనిర్వాహకకార్యదర్శి చెక్కా పూర్ణచంద్రరావు, ఇంగిలిపాకలంక మాజీ సర్పంచ్ ఘంటసాల విజయబాబు, పెనుమాకలంక మాజీ సర్పంచ్ ఘంటసాల వెంకటరాజు, కానుకొళ్లు గ్రామపార్టీ నాయకులు కోసూరి మాణిక్యాలరావు, గంగుల గోపాలకృష్ణ, బుసనబోయిన మంగారావు, గంగుల చిన్న భద్రరామయ్య , వలమా జయరాజు, బలే లక్ష్మణ, బలే ప్రసాద్, కుర్మా రాజు, సురేష్, వెంకటేష్, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పదవి పీకినా సిగ్గులేని మనిషి కొడాలి నాని

● నిప్పులు చెరిగిన మాజీ మంత్రి ఉమా



మైలవరం (చైతన్యరథం) నవంబరు 05: చేతికాని వాడవని దద్దమ్మవని పనికిమాలిన వాడివని అవినీతి పరుడవని నీ మంత్రి పదవిని జగన్ పీకేసినా.. నీకు సిగ్గు లేకుండా మాజీ సీఎం చంద్రబాబు గురించి, పవన్ కల్యాణ్ గురించి 420 మాటలు మాట్లాడతా వెదవా అని మాజీమంత్రి కొడాలి వెంకటేశ్వరరావుపై టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఫైర్ అయ్యారు. ఐదేళ్లు మంత్రిగా నేను ఉన్నప్పుడు హైదరాబాద్‌లో వ్యాపారాలు చేసుకున్న నువ్వు ప్రజల గురించి ఎప్పుడైనా మాట్లాడావా? అని ప్రశ్నించారు. తప్పుడు కేసులకు, ఎస్సీ, ఎస్టీ కేసులకు చావుకు రేవుకు తెగించి ఉన్నారు టీడీపీ కార్యకర్తలన్నారు. సన్నబియ్యం, డబ్బాబియ్యం ఏమయ్యాయన్నారు. బియ్యం కాకినాడ పోర్టుకు వెళుతున్నాయని ఆరోపించారు. విశాఖ స్టీల్ ప్యాక్టరీ అమ్మకం గురించి, రైల్వే జోన్ గురించి, కడప స్టీల్ ప్యాక్టరీ గురించి ప్రధాని మోదీ వద్ద మాట్లాడే ధైర్యం నీ సీఎం జగన్ కు ఉందా ? అని ప్రశ్నించారు. మంత్రిగా ఉన్నప్పుడు నువ్వు హైదరాబాద్ లో ఉన్నావా? గుడివాడలో ఉన్నావా? ఎవరి పొలికల్ టూరిస్టులో ప్రజలందరికీ తెలుసునన్నారు. డీజిల్, పెట్రోల్ ధరలు కేంద్రం పెంచుతుందా ? మాకు తెలియని విషయాన్ని నువ్వు చెబుతావా. వివేకానంద రెడ్డిది గుండె పోటో, గొడ్డలి పోటో మాట్లాడే దమ్ము నీకుందా? అన్నారు. కుప్పం సంగతి మీకెందుకు పులివెందుల్లో జగన్ ఓటమి ఖాయమన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే 24 గంటలు తిరగకుండా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి ఆ పేరునే పెడతామన్నారు. చంద్రబాబు గురించి మాట్లాడే నైతిక అర్హత కొడాలికి లేదన్నారు.

## రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తున్న వైసీపీ

● ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి : దొమ్మలపాటి రమేష్



మదనపల్లి (చైతన్యరథం) నవంబరు 05: ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే వైసీపీ నేతలు ఓర్చులేక పోతున్నారని, ప్రతిపక్షాలను టార్గెట్ చేసుకుని రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ దొమ్మలపాటి రమేష్ వ్యాఖ్యానించారు. నందిగామలో చంద్రబాబుపై వైసీపీ మూకల దాడిని ఖండించిన ఆయన... టీడీపీకి వస్తున్న ఆదరణ చూసి జగన్‌రెడ్డికి భయం పట్టుకుందని, కాబట్టే ఆయన పేటీఎమ్ బ్యాచ్‌తో దాడులకు తెగబడుతున్నారని మండిపడ్డారు. అధికారంలో ఉండి కూడా సీఎం ఎక్కడైనా వెళ్లాలంటే పోలీస్ బందోబస్తుతో పాటు పరదాల మాటున జగన్‌రెడ్డి ప్రజల్లోకి వెళ్లాల్సి వస్తుందని, అదే చంద్రబాబు సింగిల్‌గా తిరుగుతున్నారని అన్నారు. వైసీపీ నాయకులు ఎన్ని దాడులకు పాల్పడిన తాము భయపడే ప్రసక్తే లేదని, రాబోయే రోజుల్లో మరింత ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి పట్టణ అధ్యక్షులు జోలెపాలెం భవాని ప్రసాద్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పమిడిముక్కలలో బాదుడే బాదుడు

● పాల్గొన్న వర్ల కుమార్ రాజా



పామర్రు (చైతన్యరథం) నవంబరు 05: పమిడిముక్కల మండలం అగినపర్రు గ్రామంలో జరిగిన బదుడే బాదుడు నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. జగన్‌రెడ్డి అరాచక పాలనను ఎండగడుతూ రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పమిడిముక్కల మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు రాజులపాటి శ్రీనివాసరావు, కొల్లూరు బాబ్జి, గ్రామ పార్టీ అధ్యక్షులు మండల పూర్ణచంద్రరావు, బొబ్బ ప్రకాష్, ఐల భోగయ్య, ఐల వినోద్‌రావు, వీరంకి బిక్షాలు, కుమ్మర రామారావు, లింగమనేని బాబురావు, మోటూరి సుబ్బయ్య, శంకర్రావు, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాళ్ల దాడి పరికిపంద చర్య



అమరావతి (చైతన్యరథం) నవంబరు 05: టిడిపి అధినేత చంద్రబాబు కాన్వాయ్‌పై రాళ్ల దాడి పిరికిపంద చర్య అని ఇది ముమ్మాటికి ప్రభుత్వ వైఫల్యమేనని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు గుమ్మడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు. జగన్ పట్టపగలే ప్రజాస్వామ్యాన్ని హత్య చేస్తున్నారని, తమ కార్యకర్తలకి ఎదుటి వారిపై దాడు చేయమని లైసెన్సులు ఇచ్చి రోడ్ల మీదకి వదిలి పెడుతున్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడిపై దాడి జరుగుతుంటే పోలీసులు చోద్యం చూస్తున్నారు. ఈ ఘటనపై డిజిపి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. గతంలో ఇలాంటి చర్యలు ఏవైనా జరిగితే జగన్ రెడ్డి పాదయాత్ర సజావుగా సాగేదా? ఆయన ఓదార్పు యాత్ర ప్రశాంతంగా సాగేదా? ఆరోజు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి హోదాలో జగన్ పాదయాత్ర గాని, ఓదార్పు యాత్రకు గాని పోలీసులతో రక్షణ కల్పించి ఒక ప్రతిపక్ష నాయకుడిని గౌరవంగా చూసుకున్న దమ్ము, ధైర్యం నాయకుడు మా చంద్రబాబు నాయుడుకు సొంతమన్నారు. ఈరోజు పిరికిపందలా, పిల్ల చేష్టలతో తెలుగుదేశం పార్టీ ప్రభంజనాన్ని చూసి భయపడి చేస్తున్న ఈ చర్యలను మేము తీవ్రంగా ఖండిస్తున్నామని సంధ్యారాణి పేర్కొన్నారు.

# జగన్‌రెడ్డి పాలనలో ప్రజలు బ్రతకడమే కష్టంగా మారింది

● యరపతినేని శ్రీనివాసరావు



గురజాల (చైతన్యరథం) నవంబరు 05: జగన్‌రెడ్డి పాలనలో ప్రజలు బ్రతకడం కష్టంగా మారిందని, పెరిగిన విద్యుత్, ఆర్టీసీ ఛార్జీలతోపాటు నిత్యావసరాల ధరలు భారీగా పెరగడంతో సామాన్యుడు అనేక ఇబ్బందులకు గురౌతున్నాడని మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత శుక్రవారం "పల్లె పిలుస్తుంది", "బాదుడే బాదుడు" కార్యక్రమాల్లో భాగంగా పిడుగురాళ్ల మండలం జూలకల్లు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజా సమ్యలపై గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అనారోగ్య కారణాలతో బాధపడుతున్న టీడీపీ నాయకులను, కార్యకర్తలను పరామర్శించారు. వివిధ కారణాలతో మృతి చెందిన పార్టీ శ్రేణుల కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్మాణం చేపట్టలేదనే కారణంతో పట్టాలు రద్దు చేయడం సరికాదు

● పేదల ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సాయాన్ని పెంచాలి : వేగుళ్ల జోగేశ్వరరావు

మండపేట (చైతన్యరథం) నవంబరు 05: ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన ఇళ్ళ పట్టాల్లో లబ్ధిదారులు వేగంగా ఇంటి నిర్మాణం చేపట్టాలని లేదంటే సదరు పట్టాలను తాము రద్దు చేస్తామంటూ అధికారులు నోటీసులు ఇవ్వడం సరైంది కాదని టీడీపీ ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు వ్యాఖ్యానించారు. మండపేటలో జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణా కమిటీ (దిశ) తొలి సమావేశం శనివార అమలాపురం ఎంపీ చింతా అనురాధ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే జోగేశ్వరరావు మాట్లాడుతూ... ప్రభుత్వం కేటాయించిన పట్టా భూముల్లో ఇళ్ల నిర్మాణం చేపట్టలేదనే కారణంగా 240 మంది లబ్ధిదారులకు అధికారులు నోటీసులు ఇచ్చారని, రాయవరం మండలం మాచవరం 210 మందికి, వెంటూరు 30 మందికి మొత్తం 240 మందికి నోటీసులు ఇచ్చారని, కానీ అధికారుల మినిట్స్ బుక్‌లెట్‌లో మాత్రం 32 మంది మాత్రమే నోటీసులు ఇచ్చినట్లు చూపిస్తున్నారని అన్నారు. పెరిగిన నిర్మాణం వ్యయంతో ప్రస్తుతం పేదలు ఇంటి నిర్మాణం చేపట్టడం సాధ్యం కాదని, ప్రభుత్వం ఒత్తిడితో నిర్మాణం చేపట్టలేక ఇళ్ల పట్టాలను లబ్ధిదారులు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి దాపరించిందన్నారు. దీంతో పేదవాడి సొంతింటి కల కలగానే మిగిలిపోతుందన్నారు. ఇదే విషయంపై గతంలో జోగిరమేష్‌తో చర్చించడం జరిగిందని, అయినా అధికారులు లబ్ధిదారులకు నోటీసులు ఇవ్వడం సరైంది కాదన్నారు. మరో వైపు నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణంపై ఇప్పటికే వైసీపీ నేతలు అనేక హామీలు ఇచ్చారని కానీ వాటి అమలు విషయంలో మాత్రం ముందుకు రాకపోవడం బాధాకరమన్నారు. ఈ నెల 15న జరిగే సమావేశంలో మంచి నిర్ణయం తీసుకోవాలని కోరారు.



# జగన్ హయాంలో హత్యాయత్నాలు అలవాటుగా మారాయి



● చంద్రబాబు రోడ్‌షోపై జరిగిన దాడిని ఖండించిన పొత్తూరి రామరాజు

నర్సాపురం (చైతన్యరథం) నవంబరు 05: ఎన్టీఆర్ జిల్లా నందిగామలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు నిర్వహించిన రోడ్ షోపై జరిగిన వైసీపీ మూకల దాడిని నర్సాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ పొత్తూరి రామరాజు ఖండించారు. వైసీపీ గుండాలో దాడిలో గాయపడిన సెక్యూరిటీ ఛీప్ ఆఫీసర్ మధు త్వరగా కోలుకోవాలని కోరారు. చంద్రబాబు రోడ్ షోకు వస్తున్న జన ప్రభంజనాన్ని చూసి తట్టుకోలేక అధికార పార్టీ నేతలు ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్నారని, సొంత చిన్నాన్న వివేకనంద రెడ్డినే హత్య చేసిన వారు ప్రతిపక్ష నాయకులపై క్షపూరితమైన రాళ్లదాడులు, హత్యాయత్నాలు చేయడం అలవాటుగా మారిందన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు ఉత్పన్నమైతే చాలా తీవ్రమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ, ప్రధాన కార్యదర్శి కొల్లు పెద్దిరాజు, కౌన్సిలర్ పాలూరి బాబ్జి, అధికారి అనంతరామారావు, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, సంకు భాస్కర్ నాయుడు, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, సిరిగినీడి రాజ్యలక్ష్మి, తిరుమణి శశిదేవి, కొలచన పద్మ, బోరా చిన్నయమ్మ, బండి వరలక్ష్మి, అందే రామకృష్ణ, ముస్కుడి రవి, తాడివాడ రమేష్, షేక్ మౌలాలి, కోరాద పాపారావు, చెల్లుబోయిన వాసు బాబు, బర్రె మురళి, మల్లాడి మూర్తి, భూపతి బాబ్జి, గల్లా బాబ్జి, కడిమి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణను చూసి జగన్ జీర్ణించుకోలేకపోతున్నాడు

● నందిగామ ఘటనపై కాలవ మండిపాటు



రాయదుర్గం (చైతన్యరథం) నవంబరు 05: తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడుకి వస్తున్న ప్రజాధరణను వైసీపీ జీర్ణించుకోలేకపోతోందని, అందుకే సీఎం జగన్ ఆయన్ను దొంగ దెబ్బ తీయాలని కుట్రలు చేస్తున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత శుక్రవారం చంద్రబాబు పర్యటనలో భాగంగా నందిగామలో కరెంటు తీసేసి, రాళ్లు వేయించడాన్ని బట్టి చూస్తే జగన్ ఎంతగా భయపడుతున్నాడో ఇట్టే అర్థమవుతుందన్నారు. తన పాలనలో శాంతి, భద్రతల వైఫల్యాన్ని జగనే చాటుకున్నట్లయిందని, భౌతిక దాడుల ద్వారా ప్రతిపక్ష నాయకుడిని భయపెట్టాలనుకోవడం ప్రజాస్వామ్యంలో ప్రమాదకర సంకేతమన్నారు. జగన్‌రెడ్డి అభివృద్ధి చేయలేక ప్రశ్నిస్తున్న వారిపై దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. పాలకులు ఇలాంటి 'పిచ్చి'పనులు మానుకోకపోతే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని కాలవ శ్రీనివాసులు హెచ్చరించారు.

# సైకో గ్యాంగ్‌పై చర్యలు తీసుకోవాలి : ఐటీడీపీ ఉపాధ్యక్షుడు అబిద్ షేక్




నందిగామ (చైతన్యరథం) నవంబరు05: గత శుక్రవారం నందిగామలో టీడీపీ అధినేత చంద్రబాబుపై జరిగిన రాళ్ల దాడిని ఐటీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అబిద్ షేక్ ఖండించారు. టీడీపీ పట్ల ప్రజల్లో రోజు రోజుకు ఆదరణ పెరుగుతోందని ఇది జీర్ణించుకోలేని జగన్‌రెడ్డి తన సైకో గ్యాంగ్‌తో చంద్రబాబు పర్యటనపై రాళ్ల దాడి చేయించడం దుర్మార్గమన్నారు. దాడి ఘటనలో భద్రతా చీఫ్ మధుకు గాయాలు కావడం బాధాకరమని, దాడికి పాల్పడిన వారిపై ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అభివృద్ధి చేయడం చేతగాక వైసీపీ సైకోలచే దాడులకు పాల్పడుతున్న జగన్‌రెడ్డికి రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు. రాష్ట్రాభివృద్ధి ఒక్క టీడీపీతో సాధ్యమన్న ఆయన వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

## పట్టభద్రుల ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించాలి

● ఎన్నికల కమీషన్‌కు భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, హరిప్రసాద్ వినతి



కడప (చైతన్యరథం) నవంబరు 05: రాబోయే పట్టభద్రుల ఎన్నికలకు ఇప్పటి నుంచే అధికార వైసీపీ నాయకులు అభ్యర్థులను ప్రలోభాలకు, బెదిరింపులకు గురి చేస్తున్నారని, దైర్యం ఉంటే నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలని టీడీపీ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్ డిమాండ్ చేశారు. దాడులు దౌర్జన్యానికి పాల్పడి ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని, వారి ఆటలు ఇక సాగనివ్వమని, ఓటమి పాలు కావడం ఖాయమనే ఉద్దేశంతోనే అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు. తమకు అనుకూలంగా ఓటు వేయకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఓటర్లను సైతం బెదిరించడం దారుణమన్నారు. పట్టభద్రులు ఓట్లను నమోదు చేసుకోకపోతే పథకాలు రద్దు చేస్తామని బెదిరింపులకు దిగతున్నారని, ఈ వ్యవహారంలో ప్రభుత్వమే వాలంటీర్లను ఉపయోగించడం ఎన్నికల నియమావలికి విరుద్ధమన్నారు. ప్రభుత్వ అరాచకంపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ దృష్టి సారించాలని, ప్రలోభాలకు గురి చేసే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పీఆర్సీ అలవెన్స్‌ల విషయంలో జరుగుతున్న అన్యాయాన్ని దృష్టిలో ఉంచుకుని ఉద్యోగులు ఆలోచించి ఓటు వేయాలని, ఎవరి ఒత్తిళ్లకు ఉద్యోగులు లొంగిపోకుండా ఉండాలన్నారు. ఈ సమావేశంలో టీడీపీ పార్లమెంట్ మీడియా కో ఆర్డినేటర్ జనార్దన్, తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివలు తదితరులు పాల్గొన్నారు.

## అరాచక పాలనకు బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉంది

● నందిగామ ఘటనపై కడప జిల్లా నేతల మండిపాటు



కడప (చైతన్యరథం) నవంబరు 05: నందిగామలో టీడీపీ అధినేత చంద్రబాబు రోడ్‌షోపై వైసీపీ గుండాల రాళ్లదాడిని కడప జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అమీర్‌బాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్‌లు ఖండించారు. చంద్రబాబు పర్యటనకు వస్తున్న స్పందన చూసి జగన్‌రెడ్డికి నిద్రపట్టడం లేదని, కరెంట్ తొలగించి మరి రాళ్ళ దాడి చేయడం దుర్మార్గమన్నారు. దాడికి పాల్పడిన దుండగులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో టీడీపీకి వస్తున్న విశేష స్పందన వలన వైసీపీ నాయకులు టీడీపీ నాయకులపై దాడులు చేపడతున్నారని, జనసేన పార్టీ ఆవిర్భావం రోజు జరుపుకునేందుకు స్థలం ఇచ్చారని కక్షతో ఆస్తులను ధ్వంసం చెయ్యడం నీచరాజకీయానికి పరాకాష్టగా మారిందన్నారు. రాష్ట్రంలో టీడీపీ సభలు పెడితే ప్రజలు కార్యకర్తలు చనిపోతారనే తప్పుడు సమాచారం ప్రజల్లోకి తీసుకొని వస్తున్న వైసీపీ ప్రభుత్వం. పెనుగొండలో రాష్ట్ర నాయకురాలు సబితా ఇంటిపై దాడులను ఖండిస్తున్నాం. కేంద్ర బలగాల రక్షణలో ఉన్న నాయకులకు రాష్ట్రంలో రక్షణ లేకపోతే రాష్ట్ర ప్రజలకు ఏమి రక్షణ కల్పిస్తారు? అని ప్రశ్నించారు. రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛను హరిస్తున్న జగన్ ప్రభుత్వం సీఐడిని అడ్డం పెట్టుకుని టీడీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటున్నారు. అరాచక పాలనకు బుద్ధి చెప్పే రోజు దగ్గరలో ఉందన్నారు. ఈ సమావేశంలో పార్లమెంట్ మీడియా కో ఆర్డినేటర్ జనార్దన్, నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శివ కొండారెడ్డి, జయకుమార్, తెలుగుయువత జిల్లా అధికార ప్రతినిధి నెట్లపల్లి శివరాం, రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు జీలానీ బాషా, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొమ్మలపాటి సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రాళ్ల దాడిని ఖండించిన రావి వెంకటేశ్వరరావు



నందిగామ (చైతన్యరథం) నవంబరు 05: నందిగామలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు వాహనంపై రాళ్ళ దాడి వ్యహారాన్ని పార్టీ అధిష్టానం సీరియస్‌గా తీసుకుంది. రాళ్ళ దాడి వ్యహారంలో ఎవరూ సూత్రధారులు, పాత్రధారులు అనే కోణంలో వివరాలు సేకరించే పనిలో పడింది. మరోవైపు పోలీసులు కూడా ఈ ఘటనపై సీరియస్‌గా దర్యాప్తు చేస్తున్నారు. నందిగామ సీఎం రోడ్డులో ప్రభుత్వ పాఠశాల, రైతు బజార్ మధ్య రాళ్ళ దాడి జరిగివుండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. పరిసర ప్రాంతాల్లో సి.సి టి.వి ఫూటేజ్‌ను సేకరిస్తున్నారు. ఈ విషయంపై గుడివాడ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ రావి వెంకటేశ్వరరావు స్పందించారు. దాడిని ఖండించిన ఆయన ప్రతిపక్షాలు ప్రశ్నిస్తుంటే చూస్తూ ఉండలేకపోతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలే వైసీపీకి తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి... రాజ్యాంగాన్ని పరిరక్షించాలి

● విజయవాడలో బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి టీఎన్ఎస్ఎఫ్ సభ్యుల వినతి



విజయవాడ (చైతన్యరథం) నవంబరు 05: ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి..! రాజ్యాంగాన్ని పరిరక్షించాలని..! కోరుతూ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో టీఎన్ఎస్ఎఫ్ సభ్యుల రాజ్యాంగ నిర్మాత డా॥ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి టీడీపీ వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ ప్రజాస్వామ్య హక్కుల హరించి అవినీతి పరిపాలన కొనసాగిస్తున్న జగన్మోహన్‌రెడ్డికి జ్ఞాన బోధ చేయాలని అంబేద్కర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూలగూర చరణ్‌యాదవ్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రజా సమస్యలపై ప్రశ్నించిన వారిని ఎదుర్కోలేక దాడులు చేయించే పద్ధతిలో వెళుతున్నారని అన్నారు. తాజాగా నందిగామలో పార్టీ అధినేత చంద్రబాబు రోడ్‌షోపై వైసీపీ గుండాల దాడిని వారు ఖండించారు. 40 సంవత్సరాల రాజకీయ చరిత్ర కలిగిన చంద్రబాబు ఇలాంటి దాడులు, దౌర్జన్యాలు, రౌడీయిజాన్ని ఎన్నో చూశారని, ఎన్ని నిర్బంధాలు ప్రయోగించిన వచ్చే 2024 ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గ అధ్యక్షులు శంకర మనోజ్ కుమార్ నియోజకవర్గ నాయకులు రవి, నరేంద్ర చౌదరి, శివ కిషోర్, నాగార్జున,కాశీ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకి తగిన గుణపాఠం చెబుతాం



గుంతకల్లు (చైతన్యరథం) నవంబరు 05: ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలో బాదుడే బాదుడు కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన తెలుగుదేశం పార్టీ అధినేత జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబుపై గుర్తు తెలియని దుండగులు రాళ్ళతో దాడికి తెగబడటాన్ని గుంతకల్లు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ జితేంద్రగౌడ్ ఆదేశాల మేరకు పార్లమెంట్ రైతు సంగం అధ్యక్షులు ఎమ్.ఎచ్ లక్ష్మీనారాయణరెడ్డి ఖండించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌రెడ్డి అరాచక పాలన తారస్థాయికి చేరిందని, ఏకంగా ప్రతిపక్ష నేతపైనే దాడులకు పాల్పడటం రాష్ట్రంలోని రౌడీయిజానికి నిదర్శమన్నారు. ప్రతిపక్ష నేతకి కనీస భద్రత కూడా కల్పించకుండా ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. నాడు జగన్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రను అడ్డుకోవాలని అప్పటి టీడీపీ ప్రభుత్వం భావిస్తే యాత్ర చేయగలిగేవారా? అని ప్రశ్నించారు. ప్రజల్లో టీడీపీకి వస్తున్న సానుభూతిని చూసి వైసీపీ నేతల ఒన్నుల్లో వణుకు మొదలైందన్నారు. వైసీపీ అరాచకానికి రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు.

## పేద విద్యార్థుల కడుపు కొట్టడం దారుణం

**● ఎమ్.ఆర్.వోకు టీడీపీ నేతల వినతిపత్రం**



**వినుకొండ (చైతన్యరథం) నవంబరు 05:** పల్నాడు జిల్లా, వినుకొండ నియోజకవర్గం, ఈపూరు మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బాలికలకు అందించాల్సిన రేషన్ సరుకులు సైతం పక్కదారి పట్టించి సొమ్ము చేసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్.ఆర్.వోకు మండల టీడీపీ నేతలు వినతిపత్రం అందజేశారు. వైసీపీ ప్రజా ప్రతినిధి కుటుంబ సభ్యులు పళ్ళమీసాల చెంచెయ్య సతీమణి ఆరోగ్యం మరియు దేవాచ్మాన్ తాటిపర్తి మరియమ్మలు అధికారి పప్పుల జ్యోతి అందదండలతో రేషన్ సరుకుల్ని పక్కదారి పట్టించి సొమ్ము చేసుకుంటున్నారని నేతలు ఆరోపించారు. పేదలకు అందించే ఆహారాన్ని సైతం కాజేయడం సిగ్గుచేటున్నారు. ఘటనపై విచారణ చేపట్టి దోషుల్ని సస్పెండ్ చేయాలని నేతలు డిమాండ్ చేశారు.

## నూజివీడులో ఇంటింటికి ముద్దరబోయిన



**నూజివీడు (చైతన్యరథం) నవంబరు 05:** మన-ఇంటికి మన-ముద్దరబోయిన కార్యక్రమంలో భాగంగా శనివారం నూజివీడు పట్టణం 10వ వార్డులో నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు పర్యటించి ఇంటింటికి కరపత్రాలు పంచి జగన్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక పాలనను ప్రజలకు తెలియజేసి వారిని చైతన్య పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు, తెలుగుదేశం పార్టీ నూజివీడు పట్టణ మాజీ అధ్యక్షులు గోపిశెట్టి చంద్రశేఖర్ వీరకుమార్, పట్టణ క్లస్టర్ ఇన్‌చార్జ్ మండ శ్రీను, మాజీ కౌన్సిలర్ వేమురి కృష్ణ, 10వ వార్డ్ ప్రెసిడెంట్ లావు ప్రసాద్, నాయుడు నాగరాజు, లటికే కోటేశ్వరావు, చలసాని రమేష్, గోగినేని మురళి, పులగాని, గారపాటి సాయి, జాదం లక్కోజి, కౌన్సిలర్ దాసరి స్వామి, యర్లగడ్డ ప్రసాద్, మాజీ కౌన్సిలర్ పాదం సత్యనారాయణ, పట్టణ ఉపాధ్యక్షులు తిరుమల శెట్టి ప్రదీప్ కుమార్ (పాల నాని), కండోజి, షేక్ వజిర్, రాయి రంగారావు, టౌన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని, గోళ్ళ చింతలు, తట్టుకోల శివ నాగరాజు, గాజుల రాజేష్, ఆలూరి నాగేశ్వరావు, కాటూరి దుర్గాప్రసాద్, షేక్ మునాఫ్, షేక్ జిలానీ, తురక మాణిక్యాలరావు, మరడా దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీతోనే మహిళాభివృద్ధి : గద్దె రామ్మోహన్‌రావు



**విజయవాడ తూర్పు (చైతన్యరథం) నవంబరు 05:** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మహిళలకు పెద్దపీట వేశారని, ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించారని, తెదేపాతోనే మహిళాభివృద్ధి జరిగిందని శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు తెలిపారు. శనివారం ఉదయం అశోక్ నగర్‌లోని తూర్పు తెదేపా కార్యాలయంలో పేద కుటుంబాలకు చెందిన మహిళలకు స్వయం ఉపాధి నిమిత్తం రూ.77 వేలు విలువ చేసే 11 కుట్టు మిషన్లను తన సొంత నిధులతో అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ... ఎన్టీఆర్ రాజకీయాలలో మహిళలకు అవకాశం కల్పించి చట్టసభలకు తీసుకువెళ్ళారని, చంద్రబాబు ఆ విధానాన్ని కొనసాగిస్తున్నారన్నారు. మహిళలు ఆర్థికంగా స్థిరపడాలని, వారిని ఆర్థికంగా శక్తిమంతులను చేయాలనే సంకల్పంతో దేశంలో ఎక్కడా లేని విధంగా చంద్రబాబు డ్వాక్రా సంఘాలను నెలకొల్పారన్నారు. ముఖ్యమంత్రి జగన్ డ్వాక్రా మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులను ఎల్.ఐ.సి నుంచి తీసివేసుకున్నారన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు మెప్మాద్వారా మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చి, శిక్షణా కాలంలో స్టైఫండ్ కూడా అందజేశారని, శిక్షణ పూర్తి చేసుకున్నవారికి ఉచితంగా కుట్టు మిషన్లు అందజేసి వారిని ఆర్థికంగా నిలబెట్టారన్నారు. ప్రస్తుత జగన్ ప్రభుత్వంలో ఏ ఒక్కరికైనా కుట్టు శిక్షణ ఇచ్చి గతంలో మాదిరి కుట్టు మిషన్లు ఇచ్చారా అని గద్దె రామ్మోహన్‌రావు ప్రశ్నించారు. జగన్ నవరత్నాల పేరుతో నవ మోసాలు చేస్తున్నారని, సంవత్సరం మొత్తానికి కేవలం రూ.15 వేలు ఇచ్చి మహిళలందరినీ లక్షాధికారులను చేశామని, మహిళలంతా సంతోషంగా ఉన్నారని, వారికి ఎటువంటి కష్టాలు లేవంటూ జగన్ ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు. వాస్తవానికి మహిళలు వాడే నిత్యావసర వస్తువుల ధరలు, పప్పు, నూనె ధరలతో పాటు కరెంటు చార్జీలను పెంచి ఒక్కొక్క కుటుంబం నుంచి సంవత్సరానికి పన్నులు రూపేణా ప్రభుత్వం లక్షల రూపాయల వరకు కాజేస్తుందన్నారు. ఆదే కుటుంబంలో మద్యం త్రాగేవారుంటే మరో యాభై వేలు అదనంగా కాజేస్తున్నారన్నారు. వైకాపా ప్రభుత్వంలో మహిళలకు రక్షణ పూర్తిగా కరువైందని, రాష్ట్రంలో గంజాయి విక్రయాలు విపరీతంగా పెంచేశారని, విజయవాడ నగరంలో ఏ చిన్నపాటి ఖాళీ స్థలం ఉన్నా అది గంజాయి సేవించే వారికి అడ్డగా మారిపోయిందన్నారు. దీనికి కారణం వైకాపా నాయకులే డబ్బులు సంపాదన కోసం గంజాయి విక్రయాలు విచ్చలవిడిగా చేస్తున్నారని, గంజాయి విక్రయాలు చేసేవారికి ప్రభుత్వమే అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ, కార్పొరేటర్లు పొట్లూరి సాయిబాబు, చెన్నుపాటి ఉషారాణి, అబ్దుల్ ఖాలిక్, వేముల దుర్గారావు, పేరేపి ఈశ్వర్, షేక్ కరీం, గొల్లపూడి నాగేశ్వరావు, దేవేంద్ర, తంగిరాల పౌల్, ఎం. చిన్నతల్లి, కె.రవికుమార్, ఎం. నారాయణ, పఠాన్ హయాతా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వరస్వామి దయతోనే చంద్రబాబుకు తప్పిన ప్రమాదం

**● అలిపిరిలో 108 టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్న టీడీపీ నేతలు**



**తిరుపతి (చైతన్యరథం) నవంబరు 05:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదంతోనే తమ అధినేత చంద్రబాబునాయుడు వైసీపీ గుండాల రాళ్ల దాడి నుంచి సురక్షితంగా బయట పడగలిగారని తిరుపతి తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు వ్యాఖ్యానించారు. శనివారం అలిపిరిలోని శ్రీవారి పాదాల వద్ద తెలుగు యువత, తెలుగు మహిళ, టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 108 టెంకాయలు కొట్టారు. చంద్రబాబు నాయుడుకు ఆ కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదం ఉందని, త్వరలోనే మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ సుగుణమ్మ, తిరుపతి టీడీపీ పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్, తెలుగు యువత, తెలుగు మహిళ, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబుపై రాళ్ల దాడి పిరికిపంద చర్య

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్**



**విజయవాడ (చైతన్యరథం) నవంబరు 05:** ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ జగ్గయ్య పేట నియోజకవర్గాల్లో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు కార్యక్రమంలో వైసిపి రౌడీలను పంపించి విద్యుత్ సరఫరా నిలిపి పిరికిపందల్లా రాళ్ళ దాడి చేయటం దుర్మార్గపు చర్య అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ దుయ్యబట్టారు. చంద్రబాబు నాయుడుపై రాళ్ల దాడిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు,ఎంపి కేశినేని నాని పర్యటన జిల్లా టిడిపి క్యాడర్ కి కొత్త రక్తాన్ని జోష్ ని నింపిందని చంద్రబాబు నాయుడు నిన్నటి పర్యటనకు ఘన స్వాగతం పలికిన టీమ్ టిడిపి విజయవాడ పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదలు తెలియజేశారు.

# చంద్రబాబు హత్యకు జగన్‌రెడ్డి కుట్ర

● నందిగామ దోషుల్ని శిక్షించాలి... చంద్రబాబుకు భద్రత పెంచాలి

● గుంటూరులో టీడీపీ నేతల ఆందోళన




గుంటూరు (చైతన్యరథం) నవంబరు 05: ప్రతిపక్ష నేత జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు హత్యకు కుట్రతోనే రాళ్ల దాడి చేశారని వెంటనే దోషులని గుర్తించి శిక్షించి చంద్రబాబుకు రెట్టింపు పోలీసు భద్రతతో పాటు 12 మంది ఎన్ఎస్‌జీ కమాండోలను 24కు పెంచే విధంగా రాష్ట్ర డీజీపీ కేంద్ర హోమ్ శాఖకు లేఖ రాయాలని, శాంతి భద్రతలు పరిరక్షించలేకుంటే రాజీనామా చెయ్యాలని జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు అన్నాబత్తుని జయలక్ష్మి, జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు మన్నవ వంశీకృష్ణలు డిమాండ్ చేసారు. ఈ మేరకు నల్ల జెండాలు, నల్ల బ్యాడ్జీలతో నగరంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం లాడ్జి సెంటర్‌లోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబెద్కర్ విగ్రహానికి పూలమాలతో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటిసాయి కృష్ణ మాట్లాడుతూ... వైకాపా నాయకులకు తెలుగుదేశానికి వస్తున్న ప్రజాధారణ చూసి ఓర్వలేక చంద్రబాబు నాయుడు సభలకు జనాలని రాకుండా భయభ్రాంతులకు గురిచేయాలని దురాలోచనతోనే ఇటువంటి దాష్టికాలు దాడులకు తెగబడుతున్నారని, జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఉన్న ఒక ప్రతిపక్ష నేతకే రక్షణ కల్పించలేని పోలీసులు ఇక సామాన్య ప్రజలకు ఎం రక్షణ కల్పిస్తారు. ఇది ముమ్మాటికీ శాంతి భద్రతల వైఫల్యం తప్ప వేరొకటి కాదని వెంటనే డిజిపి ప్రతిష్టాత్మకంగా తీసుకొని దోషులను గుర్తించి శిక్షించాలని అలాగే చంద్రబాబుకి ఉన్న ఎన్ఎస్‌జీ కమాండోల సంఖ్య 12 మంది నుండి 24కు పెంచాలని కేంద్ర హోమ్ శాఖకు లేఖరాయాలన్నారు. సి.ఎస్ఓ మధు పైన దాడి చేసిన దోషులపైన 307 సెక్షన్ కింద కేసు నమోదు చేయాలని లేకుంటే శాంతిభద్రతలు కాపాడలేని డీజీపీ వెంటనే తన పదవీకి రాజీనామా చేసి వైదొలగాలని డిమాండ్ చేశారు.

# గ్రామాల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

● మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు



సఖినేటిపల్లి (చైతన్యరథం) నవంబరు 05: రాష్ట్రంలో గ్రామాలు అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. మోరి గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షులు కడలి వెంకటరత్నం అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి మాట్లాడుతూ రాష్ట్రంలో వైస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి గ్రామాలలో అభివృద్ధి కుంటుపడిపోయిందని అన్నారు. గ్రామాలు మురికి కూపాలుగా మారిపోయాయని, ఏ గ్రామంలోనూ ఒక్క రోడ్డు గాని, డ్రైనేజీలు గాని నిర్మాణం జరగలేదన్నారు. అర కొర సంక్షేమంతో ప్రజల్ని మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాలలో రేషన్ కార్డులు తొలగించి అర్హత కలిగిన కొంతమంది సంక్షేమ కార్యక్రమాలు అందకుండా చేస్తున్నారని అన్నారు. గత ఐదు సంవత్సరాల తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో రాజోలు నియోజకవర్గంలో అరవై గ్రామాలు అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతే, ఈనాడు అభివృద్ధి లేక విహీనంగా మారిపోయాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ముప్పర్తి నాని, తాడి సత్యనారాయణ, పంగం సుధాకర్, చెల్లుబోయిన మహాలక్ష్మి, పిండి సత్యనారాయణ, ఉండ్రాజవరపు బాబురావు, కొండా సత్యనారాయణ, చెల్లుబోయిన శ్రీనివాస్, కవురు శ్రీనివాస్, అంతర్వేది పాలెం పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పథకం ప్రకారమే చంద్రబాబుపై దాడి

● నిందితులపై చర్యలు తీసుకోవాలంటూ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసిన తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం) నవంబరు 05: చంద్రబాబునాయుడు నందిగామ పర్యటనలో వైసీపీ గుండాలు పథకం ప్రకారమే దాడికి పాల్పడ్డారని, ఆ దాడిలో చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ కట్టమంచి మధుసూదన్‌రావు గాయపడటంతో పాటు ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ చేసిన అనుచిత వ్యాఖ్యలను మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఖండించారు. తమ అధినేత చంద్రబాబు ర్యాలీపై రాళ్ల దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ స్థానిక స్టేషన్‌లో సౌమ్య ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ... చంద్రబాబు పర్యటన ఖరారైన దగ్గర నుండి స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు కలిసి పర్యటనను అడ్డుకోవాలని చూస్తున్నారని, పోలీసులపై ఒత్తిడి తెచ్చి ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. కానీ సంకల్పం గొప్పదైతే ప్రకృతి కూడా సహకరిస్తుంది అని మళ్ళీ నిరూపించింది. చంద్రబాబు బహిరంగ సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్క నాయకులకి కార్యకర్తలకు, అందరికీ సౌమ్య అభినందనలు తెలిపారు. పూలు చల్లే సంస్కృతి మాది రాళ్ళు చల్లే సంస్కృతి మీది.. అభివృద్ధి చేసే సంస్కృతి మాది... దోచుకునే సంస్కృతి మీది... తడిగుడ్డలతో గొంతులు కోసే రకం మీరు అని మీ వైసీపీ కార్యకర్తలే చెబుతున్నారంటే వైసీపీలో ఏస్థాయి ఉన్మాదులు ఉన్నారో అర్థం చేసుకోవచ్చునన్నారు. స్థానిక వైసీపీ నాయకులు మా మాటే వేదం అంటూ సర్పంచ్‌లను దగ్గర నుండి చైర్మన్‌ల వరకు దోచుకుంటున్నారని, డమ్మీలని చేసి సింగల్ హ్యాండ్‌గా దోచుకుంటున్నారని మండిపడ్డారు. గడిచిన మూడున్నరేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రానికి జగన్‌రెడ్డి చేసిందేమీ లేదన్నారు. ప్రతిపక్ష పార్టీల సభలకు కరెంట్ కట్ చేయడం, రాళ్లు రువ్వడం వంటి సైకో పనులు చేయడంలో వైసీపీ కార్యకర్తలు, నాయకులు బరితెగించి ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. జగన్‌రెడ్డి అరాచక పాలనకు ప్రతి ఒక్కరూ చరమగీతం పాడాలని వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలే తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ గూండాలపై చర్యలు తీసుకోవాలి

● పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి డిమాండ్



కోవూరు (చైతన్యరథం) నవంబరు 05: నందిగామలో జరిగిన రోడ్ షోలో చంద్రబాబుపై వైసీపీ గుండాల దాడిని మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తీవ్రస్థాయిలో ఖండించారు. టీడీపీ పట్ల పెరుగుతున్న ఆదరణ చూసి తట్టుకోలేక కొంతమంది భయంతో దాడులకు పాల్పడుతున్నారని ఇటువంటి దాడులకు పాల్పడటం దుర్మార్గమన్నారు. ఎన్ని కుట్రలు చేసినా... ఎన్ని దుర్మార్గాలు చేసినా ప్రజలు టీడీపీ వైపే ఉన్నారనే విషయాన్ని వైసీపీ నేతలు తెలుసుకోవాలన్నారు. వైసీపీ ఎమ్మెల్యే ప్రసన్నకు చంద్రబాబును విమర్శించే అర్హత లేదని, పిచ్చి కుక్కలా మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని పోలంరెడ్డి హెచ్చరించారు. ప్రసన్న తన స్థాయి మరిచి చంద్రబాబు మరణం గురుంచి మాట్లాడటం ఆయన చేతగానితనానికి నిదర్శమన్నారు. విమర్శకు ప్రతి విమర్శ చేయడం రాజకీయాల్లో పరిపాటుగా జరుగుతుందని, కానీ వైసీపీ అధికారంలోకి వచ్చాక ప్రతిపక్షాలను ఏం చేయలేక వారి వ్యక్తిగత విషయాలు బయటకు తెచ్చి సునకానందం పొందుతున్నారని మండిపడ్డారు. కోట్ల రూపాయల డబ్బులకు ఆకర్షణ పథకానికి వైసీపీకి అమ్ముడు పోయిన ప్రసన్న నోరు అదుపులో ఉంచుకోవాలని హెచ్చరించారు. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని, కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని, ప్రతి ఒక్కరి లెక్కలు తేలుస్తామని హెచ్చరించారు.

# ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి

● శ్రేణులకు బొరగం శ్రీనివాసులు సూచన



పోలవరం (చైతన్యరథం) నవంబరు 05: బుట్టాయగూడెం నియోజకవర్గం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు అధ్యక్షతన నియోజకవర్గం సమన్వయ కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ పరిశీలకులు కోళ్ళ నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు మాట్లాడుతూ బాదుడే బాదుడు మరియు ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాలు బాగా జరుగుతున్నాయని అదేవిధంగా సభ్యత్వ నమోదు కూడా ప్రతి గ్రామంలో ప్రతి కార్యకర్తకు చేరువ చేయాలని, భవిష్యత్‌లో జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలవడం చారిత్రక అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని, అధికార పార్టీ వైఫల్యాలు ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్ళి పోరాటం చేయాలన్నారు. పోలవరం నియోజకవర్గంలో గెలుపు జెండా ఎగురవేయాలని, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో మరియు నిర్వాసితులను ఆదుకోవడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జయవరపు శ్రీరామ్మూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ పారేపల్లి రామారావు, ఏలూరు పార్లమెంట్ పార్టీ అధికార ప్రతినిధి జారం చాందినీ, ఏలూరు పార్లమెంట్ తెలుగురైతు కార్యదర్శి గద్దె అబ్బులు, ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్టా రామారావు, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి పారేపల్లి శ్రీనివాస్, ఐటీడిపి ఏలూరు పార్లమెంట్ అధ్యక్షులు శావిలి సుభాష్ చంద్రబోస్, నియోజకవర్గం తెలుగుమహిళా అధ్యక్షురాలు అధ్యక్షురాలు కుంజం సుభాషిణి, తెలుగురైతు నియోజకవర్గం అధ్యక్షులు కుంచె దొరబాబు, తెలుగుయువత నియోజకవర్గం అధ్యక్షులు గన్నిన సురేంద్రనాథ్ చౌదరి, నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు డోకుల నాగేశ్వరరావు, ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు చాపల చినబాబు, ఎస్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు మడకం రామకృష్ణ, ఎస్సీ సెల్ రాష్ట్ర సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మానేల్లి బాలు, వేలేరుపాడు మండల పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్, పోలవరం మండల పార్టీ అధ్యక్షులు బొడ్డు కృష్ణ, టీ నర్సాపురం మండల పార్టీ అధ్యక్షులు నాయుడు రామకృష్ణారావు గౌడ్, కుక్కునూరు మండల పార్టీ అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు, కొయ్యలగూడెం మండల పార్టీ ఉపాధ్యక్షులు నిమ్మగడ్డ రవీంద్ర, వేమా శ్రీను, కొమ్మన వెంకటేశ్వరరావు, కన్నాపురం మాజీ సర్పంచ్ మడకం వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు క్షేమంగా ఉండాలంటూ 101 కొబ్బరికాయలు కొట్టిన తెలుగు మహిళలు



విజయనగరం (చైతన్యరథం) నవంబరు 05: జగన్‌రెడ్డి వికృత పరిపాలన అంతం కావాలని కోరుతూ విజయనగరంలో పార్లమెంటరీ మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వరస్వామి సన్నిధిలో 101 కొబ్బరికాయలు కొట్టి దేవుణ్ని ప్రార్థించారు. రాష్ట్రంలో వైసీపీ అరాచకం రోజు రోజుకు పెరిగిపోతుందని, టీడీపీకి ప్రజల్లో మంచి పేరు వస్తుందన్న కక్షతోనే బాబు రోడ్‌షోలో రాళ్లు రువ్వి దాడులకు పాల్పడ్డారని మండిపడ్డారు. చంద్రబాబుపై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. 2024లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని వైసీపీ నేతలకు వడ్డీతో సహా చెల్లిస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అనురాధ బేగం, రాష్ట్ర తెలుగు మహిళా ప్రతినిధులు పత్తికిల్లి సూర్య కుమారి, నెల్లిమర్ల నియోజవర్గం మహిళ అధ్యక్షురాలు చిల్ల పద్మ, పార్లమెంట్ అధికారి ప్రతినిధులు పార్వతి, కళావతి, ప్రధాన కార్యదర్శి కోట్ల సునీత, కౌన్సిలర్ నర్వ రామలక్ష్మి, మహిళ కమిటీ సభ్యులు సుహాసిని, కృష్ణవేణి,సత్యవతి తదితర మహిళ కమిటీ సభ్యులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి పాలనలో ఏ వర్గం ప్రజలు సంతోషంగా లేరు

● యర్రగొండపాలెంలో బాదుడే బాదుడు



యర్రగొండపాలెం (చైతన్యరథం) నవంబరు 05: జగన్‌రెడ్డి పాలనలో ఏ వర్గం ప్రజలు సంతోషంగా లేరని, ప్రతి వర్గంపై ధరల మోత, పన్నుల భారం వేయడంతో విలవిలాడిపోతున్నారని టీడీపీ నేతలు అన్నారు. బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా శనివారం యర్రగొండపాలెం మండలం కాశీకుంట తాండా గ్రామంలో నియోజకవర్గ పరిశీలకులు గొనుగుంట్ల కోటేశ్వరరావు, గూడూరి ఎరిక్షన్‌బాబు, వైస్ చైర్మన్ మన్నే రవీంద్ర బాదుడే బాదుడు కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ బాదుడే బాదుడు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# శాంతి భద్రతలు పరిరక్షించడం చేతకాకపోతే గద్దె దిగాలి






విజయనగరం (చైతన్యరథం) నవంబరు 05: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు కాన్వాయ్‌పై జరిగిన రాళ్ల దాడిని ఖండిస్తూ, చంద్రబాబు భద్రతను మరింత పెంచాలని డిమాండ్ చేస్తూ విజయనగరంలో శనివారం బాలాజీ జంక్షన్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలుగుయువత, టీఎన్ఎస్ఎఫ్ సభ్యులు నల్ల బ్యాడ్జీలతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చాక శాంతి భద్రతలు దారుణంగా ఉన్నాయని, అధికార పార్టీ నాయకులే చాలా చోట్ల శాంతిభద్రతలకి విఘాతం కలిగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని వర్గాల వ్యక్తులు పైన, ప్రజల పైన దాడులు జరిగాయని, మొన్న అమరావతి రైతులపై, నిన్న జెడ్ ప్లస్ కేటగిరీ ఉన్న ప్రజా నాయకులు చంద్రబాబు కాన్వాయ్‌పై దాడి చేయడం రాష్ట్రంలో శాంతి భద్రతలు ఎలా ఉన్నాయో తెలియజేయడానికి నిదర్శనమన్నారు. ఈ దాడుల నేపథ్యంలో చంద్రబాబు భద్రతను మరింత పెంచాలని డిమాండ్ చేశారు. కనీసం అభివృద్ధి చేయకపోవడంతో కొత్త పరిశ్రమలు రావడం లేదని, రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో లేకపోతే ఉన్న పరిశ్రమలు కూడా పోయి యువత రోడ్డున పడే పరిస్థితి ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. శాంతి భద్రతలు పరిరక్షించలేకపోతే ప్రభుత్వాన్ని రద్దు చేసి గద్దె దిగాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత పార్లమెంట్ అధ్యక్షులు వేమలి చైతన్య బాబు, తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొగిరి పైడిరాజు, తెలుగుయువత నియోజకవర్గ అధ్యక్షులు గంటా రవి, టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు మైలపల్లి వాసు, కోరాడ రామకృష్ణ, టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు బేవర భరత్, తెలుగుయువత పార్లమెంట్ అధికార ప్రతినిధి చిప్పాడ స్వామి, కార్యనిర్వహక కార్యదర్శి పాలూరి రాజి నాయుడు, టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ కార్యదర్శి పీకేఎల్ రాజు, తెలుగుయువత సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కాళ్ళ రాజశేఖర్, తెలుగుయువత నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాయపాటి సంతోష్ వర్మ, కార్యదర్శి బందారు రాజేష్, తెలుగుయువత పట్టణ ప్రధాన కార్యదర్శి పీతల కోదండరాం, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు హర్ష రాజు, జమ్ము నారాయణరావు, సుంకరి భరత్, విజయ్ కుమార్, శ్రీను, కొండ్రు సాయి వర్ధన్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# నయా నియంత జగన్‌రెడ్డి

ఇప్పటంలో పేదల ఇళ్లను కూల్చివేసి వారి జీవితాలను అంధకారంలోకి నెట్టి తండ్రి విగ్రహం చుట్టూ మాత్రం పోలీసులతో భద్రత ఏర్పాటు చేసుకున్న నయా నియంత జగన్‌రెడ్డి






నిన్న చంద్రబాబు గారిపై
రాళ్ళు వేసింది వైసీపీ ఎమ్మెల్యే,
ఎమ్మెల్సీ ప్రధాన అనుచరులు
పరిమి కిషోర్, బెజవాడ కార్తీక్‌లు...
ఇదిగో సాక్ష్యం...
పరిమి కిషోర్
బెజవాడ కార్తీక్
కింద కవర్‌లో రాళ్ళు
కూడా చూడొచ్చు..
చంద్రబాబు
లక్ష్యంగానే
రాయి విసిరిన
ఆగంతకుడు?
PHONE
కరస్పాండెంట్